# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

MAY, 1990

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి: 7 మే, 1990 సంచిక: 5

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 458-6290

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0376



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

మార్చి నెలలో శ్రీమూర్తిత్రయ దినోత్సవం, శ్రీనివాస్ మండలిన్ కార్యక్రమం, ఉగాది కార్యక్రమం, దిగ్విజయంగా జరిగాయి. ఎంతో మంది సహాయం చేసారు. మన సమితి సభ్యులు, బంధు మిత్రులతో వచ్చారు. వీరందరికి సమితి తరఫున నా ధన్యవాదాలు.

మన తెలుగు జ్యోతి సంపాదకులు శ్రీ కిడాంబి రఘునాథ్ గారు, వారి అమ్మగారి మరణవార్త విని ఇండియా వెళ్ళారు. ఇది వారికి, వారి కుటుంబానికి కష్టసమయం. వారికి మన సమితి తరఫున నా సానుభూతి. ఈ దేశంలో ఉన్న మనం, ఇటువంటి వార్తలు విని, ఇంత దూరం ఎందుకు వచ్చాము అని పరితపిస్తాం. ఈ నూతన యుగంలో, ప్రపంచంలో అనేక దేశాలలో నివసిస్తున్న మనకు, ఇటువంటి పరిస్థితులు తప్పవు.

తెలుగు జ్యోతి ప్రచురించవలసిన సమయంలో శ్రీ రఘునాథ్ గారు లేకపోవడం వలన శ్రీ బారి గారు, నేను ఈ బాధ్యత తీసుకోవలసి వచ్చింది. ఈ పనికి శ్రీ వేమూరి కృష్ణ, శ్రీమతి ప్రభా రఘునాథ్, శ్రీమతి భారతి భావరాజు సహాయం చేశారు. వీరందరికి నా ధన్యవాదాలు.

రాబోయే కార్యక్రమాల వివరాలు, ఈ పత్రిక 7వ పేజీలో ప్రచురించాము. ఎప్పటిలాగే, మీరందరు, బంధు మిత్రులతో, ఈ కార్యక్రమాలకి విచ్చేసి, విజయవంతం గావించవలసిందిగా కోరుతున్నాను.

మూర్తి భావరాజు.

అట్టమీది బొమ్మ : COVER DESIGN

"తవ విరహే కేశవా"
రాధా-కృష్ణ మానసోల్లాసం

విషయసూచిక


మా మాట . . . . . . . . 2
చేపలు .... కథ .. కిల్లాన మోహన్ బాబు . . . 3
తేనెరుట్టు ... కథ .. బలివాడ కాంతారావు . . . 4
మండూకప్రశ్న ... పి.వి.డి . . . 5
ఉగాది వేడుకలు .. సమీక్ష . . . 7
రియల్ షేప్స్ ... కథ .. పి.వి.సునీల్ కుమార్ . . . 8
అంతరంగ నాదుడు .. కథ .. బులుసు ప్రకాశ్ . . . 9
Telugu Jyothi 20 questions - - - 11
వైకుంఠపాళి ... కథ .. రమణీకృష్ణ . . . 14
గెట్ టుగెదర్ ... కథ .... పి.శ్రీనివాసరావు --- 17
ఇందుప్రియం .. పేరడీ .. పి.విజయలక్ష్మి . . . 19
ఫేట్ ... కథ .. బి.ప్రతాప్ రెడ్డి . . . 21
తండ్రి నిమ్మతలంటి ... కథ .. జి.సత్యనారాయణ 23
భావగీతంలో భౌతిక స్పర్శ ... జి.వి.సుబ్రహ్మణ్యం . . . 24
రుబాయిలు .. కవిత .. శ్రీ తిరుమల జగన్నాథాచార్యులు .. 24
బలగం .. కథ ... పి.వి.రమణ - - - 25
పెళ్ళి చూపులు .. మినీ కథ .. ఆర్.అనూరాధ . . . 26
అతికవితా నిస్సారం ... కె.నరసింహాచారి . . . 26
రాయల్ హాస్పిక్ ... కథ .. జగన్నాయకి - - - 27
కులసంస్కారం ... కథ ... వసుంధర - - - 29
ప్రమోద వసంతం ... కవిత .. కె.వేదాంతాచారి .. 30
కాలం రెక్కలు తెగిన వేళ .. కథ .. ఉషశ్రీ . . . 31
Matrimonials . . . 33
పిల్లదొంగ .. కథ .. సుహాసిని . . . 33
జాకాలి ... కథ ... తిరుమలశ్రీ . . . 34
Why ... K. Vemuri --- 36


## EDITORIAL COMMITTEE:

A new Editorial Committee is being formed in the next few weeks with broader representation to help Telugu Jyothi grow to new dimensions. We thank the past Editorial Committee for their outstanding service.

## ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# చేపలు!

— కిల్లాన మోహన్‌బాబు

అది ఒక డిగ్రీ కళాశాల. సుమారు యాభై మంది లెక్చరర్లు అక్కడ పని చేస్తుంటారు. వారిలో లెక్క లేనన్ని గ్రూపులున్నాయి. వాటికి కొన్ని లక్ష్యా లున్నాయి. ప్రతి ఒక్కరూ మరొకర్ని ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నిస్తుంటారు.

ఫలితంగా పిటిషన్లు... ఫిర్యాదులు...

ఉన్నతాధికారులు హుటాహుటిన రావడం... ఏవో దర్యాప్తులు నిర్వహించడం అక్కడ మామూలు.

ఆ రోజు సోమవారం...

'రీజినల్ డైరెక్టర్' ఆ కళాశాలలో ప్రిన్సిపాల్ మీద ఎంక్వయిరీ కోసం వచ్చారు.

లెక్చరర్లందరూ గంభీరంగా వున్నారు.

సాయంత్రం జరిగిన ఒక సమావేశంలో అందరికీ తలా ఓ కాగితం ఇచ్చారు. అందులో ఇరవై ప్రశ్నలున్నాయి. వాటికి సమాధానాలు నింపి ఆ కాగితాలు తిరిగి జాయింట్ డైరెక్టర్ కివ్వాలి.

సోషల్ వెల్ ఫేర్ స్కాలర్ షిప్‌లలో కొంత భాగం స్వాహా చేశాడనీ, కళాశాలలో కొందరు లెక్చరర్లు అక్రమంగా ట్యూషన్లు నిర్వహించుకోవ డానికి ప్రిన్సిపాల్ సహాయం చేస్తున్నాడనీ ఎవరో పిటిషన్ పెట్టారు.

పర్యవసానమే ఆ దర్యాప్తు!

మౌనంగా అందరూ ఆ కాగితాలు నింపేసి తిరిగి ఇచ్చేశారు. జవాబులు మాత్రం ప్రిన్సిపాల్ చాలా నిజాయితీపరుడనీ, ఎలాంటి కుంభకోణాల్తో సంబంధం లేనివాడనీ రాసి సంతకాలు చేశారు లెక్చరర్లు. అన్ని కాగితాలూ అందుకున్న తరువాత జాయింట్ డైరెక్టర్ చిన్న ఉపన్యాసం ఇచ్చి తను మకాం చేసిన రహదారి బంగళాకు వెళ్ళిపోయాడు.

* * *

నేను మామూలుగా ఆ రోజు ఇంటికివచ్చేశాను. జాయింట్ డైరెక్టర్ జమదగ్ని నాకు శ్రీకాకుళంలో క్లాస్‌మేట్. అతను గవర్నమెంట్ సర్వీసులోకి వెళ్ళడం... అలా అంచెలంచెలుగా జాయింట్ డైరెక్టర్‌గా ఎదిగిపోయాడు. నేను ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా జాయినయి ఎలాంటి ప్రమోషన్ లేకుండా అలాగే వుండిపోయాను. జమదగ్నీ, నేనూ శ్రీకాకుళం కాలేజీలో కలిసే నాటకాలు వేసే వాళ్ళం. కలిసి సరదాగా తిరిగే వాళ్ళం.

ఆ తరువాత స్పాట్ వేల్యుయేషన్‌లో కూడా చాలాసార్లు కలుసుకున్నాం. అలాంటిది జమదగ్ని కాలేజీలో నన్ను పలకరించలేదు సరికదా ఏ మాత్రం పరిచయం లేని వ్యక్తిలా ప్రవర్తించడం నాకు చాలా బాధ కలిగించింది. ఇంతలో ఎవరో సైకిలుమీద రావడం కనిపించింది. వస్తూనే 'జాయింట్ డైరెక్టర్ గారు మిమ్మల్ని అర్జంటుగా రమ్మన్నారు. నేను రహదారి బంగళా బంట్రోతుని' అని చెప్పేసి వెంటనే వెళ్ళిపోయాడతను.

* * *

"నువ్వు నన్నింతేనా అర్థం చేసుకున్నది" అంటూ ఉపోద్ఘాతం ప్రారంభించాడు జమదగ్ని. "మనిద్దరం మిత్రులం అని తెలిస్తే... నేను చేసే దర్యాప్తుకి విలువేముంటుంది చెప్పు. అందుకే అలా ప్రవర్తిం చాను' అంటూ ఆప్యాయంగా పలకరించి కాఫీలు తెప్పించాడు. ప్రిన్సిపాల్ మీద ఆరోపణల గురించి ప్రస్తావించాడు. నాకు తెలిసిన విషయాలు, కాలేజీ రాజకీయాల గురించి చెప్పాను. అన్నీ విని నవ్వేసి ఊరుకున్నాడు జమదగ్ని.

"రాత్రి లింక్ ఎక్స్‌ప్రెస్‌కు వెళ్దామనుకుంటు న్నాను" అని చెప్పాడు. పాత రోజుల గురించి, మిత్రుల గురించి చాలాసేపు మాట్లాడుకున్నాం. లింక్ ఎక్స్‌ప్రెస్ ఆ రోజు సకాలంలోనే వచ్చింది. ఏదో కుంభ మేళ ఎక్కడో జరిగిందట. రైలు బాగా కిక్కిరిసి వుంది. ఎక్కడా రిజర్వేషన్ కాదు కదా, కాలు మోపేందుకు కూడా చోటులేదు. జమదగ్ని మొహం వాడిపోయింది.

"రేపు మధ్యాహ్నం నాకు హైదరాబాద్‌లో పని వుంది. ఈ రైలులో వెడితేనే రేపు ఉదయం ఫ్లైట్‌కి అందుకోగలను. ఎలాగైనా రిజర్వేషన్ దొరికేలా చూడు" బ్రతిమాలాడు జమదగ్ని. అనుకోకుండా నాకు తెలిసిన టికెట్ కలెక్టర్ ఎదురుగా వస్తున్నాడు విషయం చెప్పాను.

తాను మరొక టీటీఇకి అప్పజెప్తానని, అయితే ఇరవై రూపాయిలు బెర్త్‌కి ఖర్చవుతుందని అన్నాడు. జమదగ్నితో ఇది చెప్పాను. వెంటనే ఒప్పుకున్నాడు. రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లోకి జమదగ్నిని ఎక్కిం చాడు ఆ టీటీఇ. రైలు కదలడానికి సిద్ధంగా వుంది. "చూడు జమదగ్నీ, ఈ రోజుల్లో అవినీతికి అర్థం మారిపోయింది. నీతికి కొత్త నిర్వచనం వచ్చే సింది. మనం అందరం అవినీతి సముద్రంలో చేపల్లాగా బ్రతుకుతున్నాం. ఒక విధంగా నీ పబ్బం గడుపు కోవడానికి నీవు కూడా అవినీతిని ప్రోత్స హించాలి..." రైలు కూత వేసింది. అవినీతి ఆరో పణల మీద దర్యాప్తు చేసిన జమదగ్ని రూపం క్రమంగా 'దూరం' అవుతోంది.


The essay of Mr. Srinivas Ganesh, which won the consolation prize will be published in the next issue. Sorry for the inconvinience. Ed. & TFAS.

WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj

The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372

While You Are in India Visit:




JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA

# మండూకప్రశ్న

— పి వి జి

మనకు తెలియని చరిత్రకు పూర్వం
మన ప్రపంచపు ద్రవ్య శక్తి ఆస్తుల సర్వస్వం
ఇమిడియున్న మూలం నామరూపరహిత శూన్యం
పరిపూర్ణ పవిత్ర సౌష్ఠవ సూక్ష్మం
బహుళ మెరుగని ఏకత్వ స్వభావం
ఎవరికి తెలుసు? ఏమిటి తెలుసు?
పదే పదే నరులడిగిన ఇరుకు ప్రశ్న.

సౌష్ఠవం తరిగిన శూన్యం ఇంతింతై మరికొంతై
స్థలకాల సమన్వితమై వ్యాకోచించింది.
ఆవిర్భవించింది ఆకాశం
ప్రారంభించింది కాలప్రవాహం
చతుర్విధ మహాశక్తుల మూలసంకర్షణ
ప్రథమ శక్తి శకలాల కదే అధోగతి
సృష్టి కర్త ఆదేశంతో ఒకటి రెండయింది
రెండు వేల కోట్ల సంవత్సరాల క్రితం
ఫెర్మియానుల చెలగాటానికి బోసానులు పూలబంతులు

తనతో సరితూగని వారి సాంగత్యం
తన గౌరవానికి భంగమని
విడిపోయింది గర్వంతో గురుత్వసంకర్షణ.
లోకానికి ప్రథమ ఘడియలు విస్ఫోల్బణ విపరీతం
స్థలకాల ద్వయాలు సమృద్ధిగ వృద్ధి చెంది
లోకం వ్యాకోచించి ఉద్రిక్తత సన్నగిలింది.
మరుక్షణంలో తరిగెను మిగిలిన శక్తుల ఐక్యత.
అహం పెరిగిన బృహత్శక్తి స్వాతంత్ర్యాన్ని ప్రకటించింది.
కలిసి మెలసి తిరుగుతున్న లఘు, విద్యుత్ శక్తులు కూడా
ఇచ్చుకున్నాయి విడాకులు
ఆదిశక్తి ముక్కలయి నాలుగు శక్తుల పాలన ప్రారంభం


బృహత్ శక్తి గర్జించింది
చెదిరించింది ఫెర్మియానులని.
"మీలో బరువైన క్వార్కులే నా ప్రసాదానికర్హులు
లెప్టానులకి నాకు సంబంధం లేదు.
హేడ్రానుల అంతర్భాగాలలో
స్వేచ్ఛగా విహరించండి బయటపడితే ప్రమాదం
తస్మాత్ జాగ్రత జాగ్రత."
మరుక్షణం అవతారం హేడ్రానుల ఆకారం
రకరకాల క్వార్కులు గ్లూఆన్లతో ఆటలు
పక్షపాతి బృహత్శక్తి వళ్లు మరచి ఆనందించింది.

రేణువులను తారుమారు చేసే మాంత్రిక లఘుశక్తి
హేడ్రానులకు లెప్టానులకు లంకెలు పదిలక్షలు వేసి
సృష్టిలోని వైవిధ్యానికి పునాదులు వేసింది.
సంతృప్తిగ సంకర్షించింది.
మూడు నిమిషాలు గడిచాయి.

శకలాలు రేణువులై, రేణువులు పరమాణువులై
ప్రపంచం మారింది విస్తరించి పెరిగింది.
విద్యుచ్ఛక్తి శమించింది గురుత్వశక్తి నిద్ర
బృహత్ శక్తి మైమరపు, లఘు శక్తి ఆనందం.
తనకు చిక్కిన అవకాశం వృథా చెయ్యలేదు.

వ్యాకోచిస్తున్న ప్రపంచాన్ని కాంతి కణాలతో నింపి
స్వేచ్ఛగా హాయిగా అయిదులక్షల ఏళ్లపాటు
పరమాణువుల చుట్టూ ఎలక్ట్రానులను పేర్చి
అణువులను కట్టింది ఆడింది విద్యుదయస్కాంతం
విచ్చలవిడిగా న్యూట్రినోలు విహరిస్తే
పెరిగే రోదసిలో చల్లబడ్డాయి కాంతికణాలు.
అణువులు, బణువులు కణములతో నిండిన
వస్తు భారం పెరిగింది
నిద్ర నుండి లేచింది గురుత్వమహాశక్తి
లోకాలకి మిగిలిన భక్తి తనిచ్చి ఆకర్షణా శక్తి
విడిపోతున్న వస్తువులు బానిసలై
రాళ్లు రప్పలు గ్రహాలు నక్షత్రాలు గాలక్సీలు క్లస్టర్లు
రకరకాల ప్రైవేటు క్లబ్బులు
కొల్లలు కోట్ల సంవత్సరాల సంకర్షణా ఫలితం
విశాలప్రపంచంలో వెలిశాయి
మన ఇల్లు, మన భూమి, మన సౌరకుటుంబం.

మన కళ్లలో మనం కూపస్థ మండూకాలం
మన ప్రపంచంలో మన కళ్లు కూపస్థ మండూకం
అనంత విశ్వంలో మన ప్రపంచమొక మండూకం
మన ప్రారంభ సూక్ష్మం ఇతర సూక్ష్మాలలో ఒకటి
మనకు తెలియని అనంతంలో ప్రతి సూక్ష్మం వ్యాకోచించి
ప్రపంచమై పరిణమిస్తుందని విజ్ఞానుల ఘోష.
మనం ఎక్కడున్నామని మనం ఎవరమని
మన ఆత్మల ఘోష మన మనసుల వేదన
మన మదిగే ప్రశ్నలు మండూక ప్రశ్నలు.




## • 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

## 24 kt. GOLD BANGLES,

- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

## • FASHION JEWELRY SETS

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

## Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** **Bank of India**

(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# TFAS CELEBRATES UGADI by Murty Bhavaraju

"Franklin School is not available for our Ugadi function tomorrow"...My heart almost stopped when I heard this. After evaluating many alternatives, we quickly decided to change the venue to St. Pius School. Thanks to Ramakrishna Chalikonda and Kidambi Raghunath and a number of volunteers and their telephones, we successfully moved the function to the new school (only a few went to the wrong place and were redirected).

Too many cooks may spoil the broth, but on our Ugadi function 30 women (and possibly with help of their 'Nala, Bhimulu' at home) prepared delicious dinner for 350 people--aratikai kura, avial, spinach pappu, dosavakai, pulihora, vada, cobbari pachadi, badam barphi (I am writing this menu to tease those who couldn't make it to the function that day)! Those who came very late did not get enough food apparently --sorry, but you see it was tough to estimate food for participants ranging from 300 to 450!

With some unexpected delays such as audio problems, missing green room and missing switches to turn lights and heat, we started a few minutes late. Srilata, our Chairperson of Annual Events, welcomed everybody, followed by Anup Kautha's prayer song. I showed off telling the audience how TFAS came a long way and referred to a mini-exhibit in the dining room describing the multiple activities of TFAS--literary, cultural, recognitions to artists and other VIPs, youth and philanthropic.

Followed were two dances, Pushpanjali by Sumitra Ramaprasad and Krishna and Gopika by Radhika Akkapeddi, Claire and Christina McDonough. Morris county Telugu School students, Madhavilata Battineni, Madhulika Patibandla, Chetana Gupta, Lakshmi Sharma, Padmaja Pavuluri, and Padma Bommareddy acted in the play "Iddaru Lalithalu" (I am sure their Telugu is better than some of their cousins' in India)! Then we had Sitar by Prasad Pinisetti accompanied by Prasant Kocherlakota on Tabla, followed by Bharata Natyam by Ramya Ramanarayan.

While preparations were going on for the comedy play behind the screen, we took a break to recognize some people and give awards. First we recognized the TLCA President Polavarapu Gopalakrishna and TCC President Mangipudi Aruna who attended the function (If any one took the picture of the three Telugu association presidents together, would you please send me as it would have a great historical value)! Sapan Polepalli described the essay competition "The role of Asian Indian youth in North America" and thanked all those who donated the prizes. First prize - Anita Murthy, Second prizes - Neelima Denduluri, Sumeet Jain, Third prizes - Vasudha Bhavaraju, Rajita Bhavaraju, Consolation prizes - Sailaja Sastry, Srinivas Ganesh. Mrs. Shobha Prakash gave the awards to Anita, Vasudha, Rajita and Sailaja who were present (I am proud of them because they were all the alumni of the Morris County Telugu School where I taught. Dropouts? no..no alumni I said). We gave a plaque to Sapan for his efforts in coordinating the essay competition. Mrs. Prakash surprized us by making a few comments in Telugu which she learnt when she was in Andhra.

Next, we gave plaques to the 1988-89 Trustees of TFAS in appreciation of their services. In particular, thanks to Ramakrishna Chalikonda and Rajarao Bandaru for their help in a smooth transfer of duties to the new Trustees. Last but not the least, we gave a plaque to Kidambi Raghunath for his devoted efforts in publishing Telugu Jyothi every month since January 1984. Its circulation now includes many States in the US, Canada and India. On this occasion, Swarna Chanduri donated (on behalf of her husband Murali Chanduri, a well-known writer, who could not come) $450 to support the short story competitions in India through Andhra Jyothi.

The highlight of the evening was the hilarious play "Putukku Jara Jara Dubukku Mey" written by Divakarababu, directed by Appajosyula Satyanarayana who also acted in the play, and music by K.V.R. Chary. The other participants in the play were Bala Madduri, Tadikonda Sivakumar Sarma, Burra Nagendrudu, Murukutla Rajagopal and Yerraguntla Raghunatha Rao.

All participants were given a memento for their efforts. We appreciate the help of a number of people to make this event a success-- all those who prepared food, served the food and cleaned the place; those who helped with stage arrangements and collecting donations; Neppalli Prasada Rao and Polavarapu Srinivas for contributions to defray many expenses; Savita Ramachandani and Rohini Kumar for their contributions and their stalls.

---

## ANNOUNCEMENTS

* New York, July 1, 1990, HONOR AWARD: to honor Sri Bezawada Gopala Reddy, recipient of Raja Lakshmi & Dr. K. V. Rao - Jyothi Rao award for 1989. Program includes entertainment.


* New Jersey, August 26, 1990, TALENT SHOW: Light vocal, or instrumental music, dance, skit, fancy dress, mimicry, gymnastics and more! Call Srilata Rao: (201) 755-7512, Mahesh Saladi: (718) 956-9151 for participation. Events will be selected to provide a variety. Stall space will be provided at a nominal contribution to vendors(jewels, sarees, food, arts, & crafts etc). Please contact Murty Bhavaraju: (201) 334-4586, Krishna Vemuri: (201) 249-8468.

* CASSETTE SALES of Vani Jairam program: two tapes for $10 by mail, $8 in person. To order, mail check payable to TFAS, Inc, 1 Woodlake Drive, Piscataway, New Jersey 08854.

* New Jersey, July 29, 1990, TLCA PICNIC: in cooperation with TFAS.

**Dates subject to further confirmation.**

(మ్యాజిక్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపిక చేసినది)




కొత్తగా వెలిసి, కళకళ లాడిపోతూన్న 'జ్యూస్ సెంటర్' చూసే సరికి ఏదైనా తాగాలనిపించింది రామ్మోహన్‌కి. ఓసారి జేబు తడుముకుని సంతృప్తి చెందాక ఆ 'జ్యూస్ సెంటర్'లోకి అడుగు పెట్టాడు. కానీ అక్కడ మిక్సీ ముందు నిలబడి బటన్లు నొక్కుతూ లస్సీలు తయారు చేస్తున్న బలరాంని చూసే సరికి మతి పోయింది రామ్మోహన్‌కి.

రామ్మోహనూ, బలరాం కాలేజ్‌మేట్స్. అంతకుమించి క్లోజ్ ఫ్రెండ్స్. రామ్మోహన్ శైలజను ప్రేమించి వీరోచితంగా రిజిస్టర్ మారేజ్ చేసుకోవడంలో బలరాం సహాయం చాలా వుంది.

"అరే మోహన్... రారా... సడెన్‌గా ఐడియా వచ్చి ఈ బిజినెస్ స్టార్ట్ చేశాను నిన్నే. కూర్చో రా... డ్రింక్ తాగుదువు గాని" అంటూ పలకరించాడు బలరాం ఆనందంగా.

డ్రింక్ పూర్తయినాక "ఎలా వుందిరా కొత్త కాపురం! మీ వాళ్ళు రాజీ పడి ఇంట్లోకి రానిచ్చారు కదా, తర్వాత ఇబ్బందులేం మొదలవ్వలేదా" నవ్వుతూ అన్నాడు బలరాం.

ఏదో చెప్పి బయటపడ్డాడు రామ్మోహన్. బలరాం జ్యూస్ సెంటర్ పెట్టడమే అదోలా వుంటే, అతడు ఎంత ఫ్రెండైనా ఓ జ్యూస్ షాపు వాడు అరే... ఒరే అనడం మరీ ఇరిటేటింగ్‌గా వుంది రామ్మోహన్‌కు.

నిన్న మొన్నటి వరకూ కాలేజ్ లైఫ్ ఎంజాయ్ చేశారు తామందరూ. ఇంతలోనే ఏం కొంప మునిగి పోయిందని... ఓ గ్రాడ్యుయేటు... అంత దిగజారి పోయి పళ్ళ రసాలూ, లస్సీలూ చేసి అమ్ముకొంటూ, ఐస్ ముక్కలు కొట్టుకుంటూ బతకడం!

వీడు సరే. మరో ఫ్రెండ్ ప్రకాష్‌గాడు ఇంకా దారుణం. వాడు ఫ్యాన్సీ కొట్టు పెట్టాడు. అదీ కాలేజ్ రోడ్‌లోనే. ఆడంగి వెధవలా గాజులు తొడుగుతూ, సబ్బు బిళ్ళలు, కుక్క గొలుసులు, ఇంకా నానా ఛండాలం అమ్ముతున్నాడు. పైగా, ఏ కాలేజ్ రోడ్‌లో తాము స్వర్ణయుగాన్ని నడిపారో ఆ కాలేజ్ రోడ్‌లో.

అమ్మాయిల వెంటపడి, వాళ్ళు ఏదేనా ఫ్యాన్సీ షాపు కెడితే "కేర్ ఫ్రీ వాడండి... కేర్ లెస్‌గా తిరగండి" అంటూ అరిచేవాళ్ళు తాము. అదంతా మర్చిపోయి బతకడానికి దారే లేనట్టు ఒకడు ఫాన్సీ కొట్టు ఒకడు జ్యూస్ సెంటర్ పెట్టారు!

'వెధవలు... డిగ్నిటీ మెయిన్‌టైన్ చెయ్యడం చేత కాని సన్నాసులు.' తనలో తనే గొణుక్కున్నాడు రామ్మోహన్.

* * * *

"అప్పుడే తొమ్మిదిన్నరయింది. ఒక్క అయిదు నిముషాలు లేటయితే చాలు హెడ్మాష్టరు మహాశయుడు విరుచుకు పడతాడు. నే వెళ్ళొస్తానమ్మా" లంచ్ బాక్స్ తీసుకుని హడావిడిగా వెళ్ళిపోయింది రామ్మోహన్ తల్లి.

ఆవిడ స్కూలు టీచరు. ఇంకో మూడేళ్ళ సర్వీసుంది. రామ్మోహన్ తండ్రి రిటైర్డు ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టరు. విశ్రాంతి తీసుకుంటూ పెన్షను డబ్బులు ఖర్చించేవాడాయన. కానీ విశ్రాంతి బోరుగా అనిపించే సరికి ఏవో రెండు ట్యూషన్లు కుదుర్చుకున్నాడు.

"ట్యూషన్కు వెళ్ళి వస్తానమ్మా" అంటూ బయలుదేరాడు ఆయన కూడా.

"ఇదిగోండి మావయ్యా, కాఫీ తాగి వెళ్ళండి" అంటూ ఆయనకు కాఫీ అందించింది శైలజ.

"మరేనమ్మా మర్చిపోయాను. పెద్ద తనం వచ్చేస్తోంది" అంటూ కాఫీ తాగి వెళ్ళిపోయాడాయన.

పెరటి వేపున రామ్మోహన్ తమ్ముడు ఏదో సైన్ బోర్డును రంగులతో నింపుతున్నాడు. వాడో కళాపిపాసి. ఇంటర్మీడియెట్ చదువుతున్నా తీరిక సమయాల్లో యేవో బ్యానర్లు, సైన్ బోర్డులు రాస్తూ వుంటాడు. తమ్ముడు చేసే పన్లు రామ్మోహన్ కేమాత్రం ఇష్టం లేకపోయినా తల్లి దండ్రుల సపోర్ట్ వాడికుండటం, అంతకు మించి వాడి ప్రవర్తనలో ఉండే ఒక విధమైన కమాండ్ వల్ల ఏమీ అన్లేక పోతున్నాడు.

శైలజ, రామ్మోహన్ మిగిలారు ఏకాంతంగా. "హమ్మయ్య... అంద రూ బిజీ, సదమనం కూడా బిజీ అవుదాం" అంటూ ఆమె దగ్గరికి చేరాడు రామ్మోహన్.

"కాస్త వుండండి బాబూ. నేనూ వంట చేసుకోవాలి. మీకేం మగ మహారాజు లు" అంటూ తుర్రుమంది శైలజ.

* * * *

డాబా పైన పరుపు, తెల్లని బెడ్ షీట్- మల్లెపూలు పరిచినట్టుంది. చంద్రుడు వెన్నెలనిస్తే, ప్రకృతి ఆ వెన్నెల్లో చల్ల దనాన్ని, గాలి కాస్త పూల పరిమళాన్ని కలిపి ఆ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా తయారు చేశాయి.

"ఏమండీ... నేనోమాట అడగనా?" అంది శైలజ.

"ఏమిటోయ్" బద్ధకంగా అన్నాడు రామ్మోహన్.

"మా ఫ్రెండు సుష్మ లేదూ. అది పని చేసే కంపెనీలో టైపిస్ట్ పోస్టు ఖాళీగా వుందంటే టెస్ట్‌కి వెళ్ళొచ్చాను. వెంటనే జాయిన్ కమ్మన్నారు. ఎనిమిది వందలు జీతం. డిగ్రీ చదివేప్పుడు నేర్చుకున్న టైపు, షార్టు హేండ్ ఇలా ఉపయోగపడుతున్నాయి. ఏమండీ... జాయినవ్వమంటారా?"

"దీన్ని అడగటం అనరు. చెప్పటం అంటారు.

అంతా నువ్వే నిర్ణయించుకున్నాక నా అనుమతి ఏమిటి పిల్లీగా! నేను చేయాల్సింది ఈ కొట్టడం మాత్రమే" అన్నాడు రామ్మోహన్ విసురుగా.

"ఎందుకండీ అలా కోపగించుకుంటారు? ఇందులో తప్పేముంది? పైగా అది మన బాధ్యత కూడా. ఎందుకంటే మిమ్మల్ని మీ తల్లిదండ్రులు పోషించాలో అక్కర్లేదో నాకు తెలీదు కానీ నిశ్చయంగా నన్ను పోషించ నక్కరలేదు. అది వాళ్ళ బాధ్యత కాదు. దట్ మిస్ట్ అయావ్స్ బికమింగ్ బర్డెన్. మనిద్దర్లో ఎవరో ఒకరు సంపాదించాలి. అది మీరైతేనేం, నేనైతేనేం? ఏరో నెన్నీళ్ళకు చన్నీళ్ళు తోడు. మీ ఇష్టం, వద్దంటే మానే స్తాను!" అంది శైలజ.

వద్దని ఎలాగనగలడు? ఆమె చెప్పిందంతా నిజమే. తమా సంపాదించక ఆమెమా సంపాదించవద్దని ఎలా చెప్పగలడు. ఏ పనీ చేయనివాడుగా వద్దని అనగలిగే అధికారాన్ని, అర్హతను పోగొట్టుకున్నాడు.

"సరే... వెళ్ళు" అన్నాడు అతికష్టం మీద.

అతడి మెదడు పొరల అడుగున అగ్ని పర్వతం కదిలింది. లావా కరుగుతోంది ఆలోచనల రూపంలో కాల్చేస్తూ. ఆమెను పెళ్ళి చేసుకున్నది తను. తిండి పెట్టి పోషించాల్సిన బాధ్యత తనది. కానీ తీసుకొచ్చి తల్లి దండ్రుల మీద ఆమె పోషణ భారాన్ని పెట్టాడు. ఆమెకు ఆత్మాభిమానం వుంది కనుక ఆ నిర్ణయం తీసుకుంది.

తమ్ముడి ప్రవర్తనలో ఆ 'కమేండ్' ఎందుకుంటుం దో ఇప్పుడర్థమవుతోంది. అతడెప్పుడూ పాకెట్ మనీ తల్లిదండ్రుల్ని అడగ్గా చూడలేదు తను. చేతిలో కళ ఉపయోగించి వాడు సంపాదిస్తున్నాడు.

రేపట్నించి ఇంట్లో అందరూ పనిచేసేవాళ్ళే, సంపాదనపరులే. వాళ్ళందరి మధ్యా తానొక్కడే...... ఏ పనీ, పాటా లేని జులాయి, సోమరి, అసమర్థుడు ఎట్సెట్రా. అన్నిటినీ మించి పరాన్న భుక్కు...... డర్టీ పారసైట్.

బలరాం జ్యూస్ షాపు పెట్టినప్పుడు, ప్రకాష్ ష్యాపి దుకాణంలో కూర్చున్నప్పుడు 'షేమ్, షేమ్' అను కున్నాడు తను. రియల్ షేమ్ ఏమిటో ఇప్పుడు తెలుస్తోంది. అది...... ఐడిల్‌గా వుండడం!

* * * *

ఉదయం... ఎప్పుడూ కొత్తదనానికి, మార్పుకూ నాందే.

'పాలు ఇంకా రాలేదు. పొద్దున్న నాలుగింటికే లేచి ఈయనెక్కడి కెళ్ళారో! త్వరగా వస్తే బావుణ్ణు. వెళ్ళి మిల్క్ పాకెట్స్ తెచ్చేవారు' అనుకుంటూ వాకిలి ఊడుస్తోంది శైలజ.

"పేపర్" అన్న పిలుపుతో పాటు పక్కింట్లోకి పేపరు దూసుకెళ్ళిన శబ్దం. ఆయన గొంతులా వుందే మిటా అని ఉలిక్కిపడి తలెత్తిన శైలజ ముందు నుంచి, నిండుగా ఉన్న పేపర్ల సంచి తగిలించుకొని, చిర్నవ్వుల్తో సైకిల్ మీద వెళుతూ రామ్మోహన్.

ఆమె పెదవులపైకి చిరునవ్వు తోసుకొచ్చింది. ఆ రెండు చిరునవ్వుల్లో లజ్జా భావం, సిగ్గు, బెరుకు ఏమీ లేవు. కేవలం ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం అనే దీపాల తాలూకూ వెలుగులున్నాయి...... అంతే!

# అంతరంగనాథుడు

-బులుసు-జీ-ప్రకాష్

మదరాసు నుండి శ్రీరంగం ప్రయాణ మయ్యాను. రంగనాథుడ్ని దర్శిద్దామనే తపన.

రిజర్వేషన్ దొరకలేదు. జనరల్ బోగీ. జనం కిటకిటలాడుతున్నారు. రైల్వే కూలీకి ఐదు రూపా యిలు సమర్పించుకుని మెల్లగా ఓ సీటు సంపాదిం చాను.

రైలు కదిలింది. గాలి వీచింది.

ఒకరి చేతుల్లోని మేగజైన్లు ఒకరు అడిగి తీసు కోడం, ఎవరు ఏయే ఊళ్ళు వెళుతున్నారని అడిగి తెలుసుకోడం జరుగుతూంది.

టికెట్ కలెక్టరు వచ్చాడు.

అందరూ టికెట్లు చూపించారు. నేను మాత్రం పాస్ చూపించాను. మా అబ్బాయి, రైల్వే ఎలెక్ట్రికల్ ఫోర్‌మన్ ఆఫీసులో పనిచేస్తున్నాడు. వాడికి డిపెండెంట్ ఫాదర్‌గా నా ప్రయాణం.

కంపార్టుమెంటంతా చెక్ చేసుకుని టికెట్ కలెక్టరు దిగిపోయాడు.

మళ్ళీ రైలు కదిలింది.

సందట్లో సడేమియా అనుకుని, ఒక వ్యక్తి ఇంకొక ప్రయాణికుని జేబులో చెయ్యి పెట్టి పర్సు తీశాడు.

"దొంగ దొంగ పట్టుకోండి" అని అరచాను. పర్సుతో సహా దొంగను పట్టుకున్నారు. నలుగురూ నాలుగు చేతుల్తోనూ యథాశక్తి చితకబాదారు. పక్క స్టేషన్‌లో రైల్వే పోలీసులకి ఆ దొంగను అప్ప జెప్పాం.

మళ్ళీ రైలు కదిలింది.

శ్రీరంగం చేరాను.

కావేరీ నదిలో స్నానం చేసి, శుచిగా, స్వామి దర్శనార్థం-చేతులు జోడిస్తూ-గర్భాలయంలో అడుగు పెట్టాను.

జగద్విఖ్యాత పురాతత్త్వ శాస్త్రవేత్త డాక్టరు ఆనందకుమారస్వామి-"ఈ జగత్తు అనే నాటక రంగానికి ప్రభువు రంగనాథుడు. నాటక రంగం మీద నాట్యం చేసేవాడు, పరమశివుడైన నటరాజు. ఈ యిద్దరూ లేకపోతే సృష్టే లేదు!" అని వ్యాఖ్యానించారు.


ఓహో! ఇటువంటి రంగనాథుడినా నే దర్శించ బోయేది?

స్వామి విగ్రహానికి నమస్కరిస్తూనే వున్నాను గానీ, మనసు నిలకడగా లేదు. కారణం-నేనింకొకరి పాసుమీద ప్రయాణం చెయ్యడం. నా కుమారు లెవరూ రైల్వే ఉద్యోగులు కారు. ఇంకొక రైల్వే ఉద్యోగి అయిన ఓ యువకుడు, తన మీద ఆధారపడ్డ తండ్రి, శ్రీరంగం వెళుతున్నట్టుగా పాసు తీసుకుని నాకిచ్చాడు. ఆ రైల్వే ఉద్యోగి తండ్రిగా నేను ప్రయాణమయ్యాను.

మనలో చాలా మందికి ఒక అపోహ వుంది. కంటికి కనిపిస్తుండగా దొంగతనం చేసినవాడు కాని, దొంగతనం చేస్తుండగా పట్టుబడినవాడుకాని 'దొంగ' అని.

నేనంటే ఆ దొంగను పోలీసులకు అప్పజెప్పాను కాని, నా మాటేమిటి? తప్పుడు పాసుమీద ప్రయాణం చెయ్యడం 'దొంగ'తనం కాదా?

ఈ విషయం రాతి విగ్రహ రూపంలో వున్న రంగనాథుడికి తెలుసునో లేదో కానీ, నా అంత 'రంగనాథుడి'కి తెలుసు కదా?



# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao.

In this forum, Telugu Jyothi publishes some interesting questions and also provides answers elsewhere in this issue.
During the last two months' issues, we discussed about water. In this issue and in the next issue, we shall discuss the most important and interesting living creatures of water, namely FISHES. An extinct fish, a jawless, yet armored member of class Agnatha, was the first vertebrate and the seed ancestor of all amphibians, reptiles, fishes, birds and mammals, incl. man !

1. Do fishes outnumber humans ?
2. Are there any real maneaters amongst sharks and whales?
3. Is there any 4-eyed fish?
4. Which is the largest fresh water fish ?
5. Which is the largest salt water fish?
6. Which is the smallest sea fish?
7. Which is the smallest fresh water fish ?
8. Which is the smallest fully grown shark ?
9. Do some fish really fly ?
10. Which fish is considered the most beautiful fish?
11. Do fish build nests ?
12. Can any fish live on air only (not whales)?
13. Do fish ever live as parasites ? And do fish have parasites?
14. Do fish have nursery ?
15. Can fish live in freezing waters and boiling waters?
16. Which is the most abundant fish?
17. Which is the least common fish ?
18. Which is the fastest fish ?
19. Which is the slowest fish ?
20. Do fish help in "environmental cleaning" ?

Answers on page no.32...

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$

CONVIENIENT ONE STOP SHOPPING
VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special: $18.99 per Tape.
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA
1692 Oak Tree Road Edison, NJ

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

---

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*


IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372


- 4 Blocks from Sam & Raj
- 2 Miles from Hindu Temple via Northern Boulevard
- Open 7 days by appointment
- Mail Orders Welcomed

**(718) 779-2947**

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*



Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

**A-8, Newport Center Mall**
**30, Mall Drive West**
**Jersey City, NJ 07310**
**(201) 626-6200**

**34-33, 75th Street,**
**Jackson Heights,**
**NY 113722**
**(718) 429-5230**

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

"అయిపోయింది ధర్మజా... పూర్తిగా ఓడిపోయావు. రాజ్యం, ఆస్తి, సోదరులు, చివరికి నిన్ను నువ్వు కూడా పణం పెట్టి ఓడిపోయావు..." అని వికటంగా నవ్వాడు శకుని.

అవనత శిరస్కు డయినాడు ధర్మజుడు.

ఆశ...ఓడాదు తను...ఏమో...మరొక్క ఆట ఆడితే పోగొట్టుకున్నదంతా తిరిగి పొందవచ్చునేమో. ఆశామోహం మళ్ళీ చుట్టుకుంది. తన సోదరులపైనా, రాజ్యం పైనా వున్న తనధికారాన్ని దుర్వినియోగం చేసుకున్నాడు తను. ధర్మజుడి కలలు అవమాన, అసహన భారాలతో మంకెన పువ్వులయినాయి.

మాయా ద్యూతాన్ని వీక్షిస్తున్న కౌరవ ప్రముఖులు ఉసిగొలుపుతున్నారు, ఉక్రోష పరుస్తున్నారు.

మరొక మారు ప్రయత్నిస్తే... పరాజయ భారం తప్పదేమో... ఇన్ని అపజయాలను ఎదుర్కొన్న ఈ శరీరం మరొక్క అపజయానికే కుంగేనా? అయినను ఫర్వాలేదు. "మరొక్క ఆట...నాకు మిగిలిన ఒక్క ఆస్తి అయిన నా అర్థాంగి పాంచాలిని పణంగా పెదుతున్నాను" భావ రహితంగా పలికింది ధర్మనందనుడి స్వరం.

పాంచాలి వస్తువా?

స్త్రీని పణంగా పెట్టే అధికారం పురుషుడికి వున్నదా? కానీ అది జరిగింది...

అయినా ధర్మరాజు ధర్మ-రాజుగానే మిగిలిపోయాడు చరిత్ర పుటలలో.

ఇది చరిత్ర......ఇది ఇతిహాసం...

కాని వాస్తవం......???

ప్రస్తుతం???

సృష్టిని నడిపిస్తున్న ఒకే ఒక శక్తి.

ధనం...ఆశ...ఆశ ఇంటు...ఆశ ఇంటు...ఆశ ఇంటు

..........................................................

అనుక్షణం ప్రతి మనిషీ ఆడుతున్న ఆట...

కాదు-దాదాపు ప్రతి మనిషీ ఆడుతున్న ఆట...

జూదం......

చదువుతున్న పుస్తకం ప్రక్కన పడేశాడు కృష్ణ... కృష్ణ చైతన్య.

చిరాకేసింది తనకి. అదేదో తప్పులా రాస్తారు పతి ఒక్కళ్ళూ...

ప్రపంచంలో కూకటి వేళ్ళతో పాతుకుపోయిన విషయాన్ని ఎవరు కాదనగలరు? జూదం కానిదేది? జీవితమే జూదం కదా!

తిండి తిని అరిగేవరకూ అందులో విషం లేదనీ, పీల్చే గాలిలో ఆ క్షణాన విషం లేదని, నిద్రపోతే లేవడం ఖాయమని చెప్పగలమా?

ప్రతిదీ రిస్కే...జూదమే...

ఆ మాత్రం రిస్కులు తీసుకున్నవాడే అంచెలంచెలుగా పైకి రాగలడు. అవకాశాన్ని అందుకోగలడు.

అలా ఛాలెంజ్‌గా జీవితాన్ని రిస్కీగా మలచుకుని ఆడుకుని వుండకపోతే తానీరోజు ఈ స్థితికి చేరేవాడే కాదు. ఆఫ్టరాల్ ఇంటర్ దాటి చదవలేకపోయిన తను చిన్న ఉద్యోగం మానుకుని, షేర్ల మీదా, రేసుల మీదా విజృంభించి ఎంతో చాకచక్యంతో లక్షలార్జించి ఓ పెద్ద సంస్థకి అధినేత అయ్యాడంటే దాని వెనక ఎంత రిస్కు తీసుకున్నాడు తను!!! లేచి తలుపు దగ్గరికి నడిచాడు కృష్ణ. బయటికి వచ్చి ఇంటి ఎదురుగా వున్న లాన్‌లో నడుస్తూ అప్రయత్నంగా గోడకవతల రోడ్డుపైకి దృష్టి సారించాడు.


ఆరోజు ఆదివారం కావడంతో ఇంట్లోనే వున్నాడు. కృష్ణ అంటే అది పూర్తిగా నిజం కాదు.

కారణం అతను ఆదివారాలూ ఇంట్లో వుండడం సాధారణంగా జరగదు. ఎప్పుడూ వ్యాపారం, ధనార్జనలు తప్ప మరో ఆలోచన రాదు అతనికి.

ఇంట్లో వుండేదే సగటున రోజుకి ఆరు గంటలతను. అందులో మూడు గంటలు నిద్రకి పోగా మిగిలిన మూడు గంటలూ భార్యతో పోట్లాడడంతో గడిచిపోయేది.

వ్యాపార సంబంధమైన టెన్షన్‌లను తను భార్య మీద తీర్చుకోవడంవల్ల అలా నిరంతరం వారిద్దరికీ ఘర్షణలు, లేక తనని ఏ మాత్రం గుర్తించని భర్త వచ్చిన కొంత సేపు కోపంగానే వుండడం భరించలేని సీత ఎదురు తిరగడం వల్ల ఘర్షణలు జరిగేవో చెప్పడం కష్టం గాని అస్తమానమూ వారిద్దరి మధ్యా గొడవలు జరగడం మాత్రం నిజం.

కృష్ణ గోడ మీదుగా రోడ్డు వైపుకి దృష్టి సారించే సమయానికి సరిగ్గా ఎనిమిది గంటలవుతోంది ఆ ఆదివారం ఉదయం. అక్కడ కనిపించిన దృశ్యానికి ముందు ఆశ్చర్యమూ, వెంటనే కుతూహలమూ కలిగాయి అత



నికి.

ముగ్గురు పిల్లలు ఆడుకుంటున్నారక్కడ.

ఎనిమిది పదుల మధ్య వుంటుంది వారి వయసు.

అందులో ఆశ్చర్యపడవలసిన విషయమేమీ లేదు.

అయితే కృష్ణను ఆశ్చర్యపరిచింది పిల్లలాడుకుంటున్న విషయం కాదు. ఆ ఆట పద్ధతి.

రోజూ ప్రొద్దున్న డైరీ పాలు ఉపయోగించి బయట పడేసిన పాల పేకెట్లు ఖాళీవి ఏరుకుని కొట్లలో అమ్మి డబ్బు సంపాదించుకునే పిల్లలు వారు.

ఒక్కొక్కడి దగ్గరా సుమారు పది, పన్నెండు పాల పాకెట్లున్నాయి. ఆ పాకెట్లు ప్రక్కనే వుంచుకుని ఓ అయిదు పైసల నాణెంతో బొమ్మా బొరుసా ఆడుకుంటున్నారు వాళ్ళు—ఆ పాల పాకెట్లను పందెం కాసి...... అబ్బురపడ్డాడు కృష్ణ.

ఈ పసి వయసులోనే ఆ పిల్లలలో ఎంత ఛాలెంజ్? ఎంతటి ఉత్సాహం? ఎంతటి రిస్క్ ఎలిమెంట్?

అన్ని పాకెట్లనూ తానే గెలుచుకుని, అన్నీ అమ్మి ఇంటికి ఎక్కువ డబ్బులు పట్టుకెళ్ళాలని వాళ్ళలో ఎంతటి ఆరాటం? ఒకవేళ అన్ని పాకెట్లూ ఓడిపోతే ఆ రోజుకిక పస్తే అన్న ఆలోచనని ప్రక్కకి నెటి, గెలుపు కోసం ఎంత జోరుగా ఆడుకుంటున్నారు?

కృష్ణకి వాళ్ళందరిలోనూ తన పోలిక కనిపించింది.

తనలా వారందరిలోనూ ఓ పట్టుదలా, ఓ ధ్యేయం వున్నాయి.

గుడ్...

తనలాగే వాళ్ళూ ఏదో రోజున బాగా పైకి వస్తారు. జీవిత వైకుంఠపాళిలోని ఒక్కో మెట్టే స్పీడుగా ఎక్కుతూ తనలాగే ముప్పై రెండో ఏటకే ఆకాశాన్నందుకో గలరా? తప్పకుండా......

ఈ దృశ్యం అతనిలో ఎంతటి ఆశ్చర్యాన్ని కలిగించిందో ప్రక్కనే వున్న మరో పిల్లవాడు అతనిలో అంతటి కుతూహలాన్నీ కలిగించాడు.

ఆ పిల్లవాడి చేతిలో అయిదే పాకెట్లున్నాయి.

వాటినలాగే గుండెలకి హత్తుకుని ఆ ఆడుతున్న వారివైపు కాస్త విసుగ్గానూ, నిర్వికారంగానూ చూస్తూ నిల్చున్నాడతను,

చూస్తున్నకొద్దీ కృష్ణలో కుతూహలం పెరగసాగింది. ఇక ఉండబట్టలేక గేటు తెరచి ఆ నిల్చున్న కుర్రవాణ్ణి పిలిచాడు. అతనికో పన్నెండేళ్ళుంటాయి. కృష్ణ పిలిచే సరికి క్షణం తటపటాయించి, బెరుగ్గా వచ్చి నిల్చున్నాడతను. చేతిలో పాకెట్లు కృష్ణ తీసేసుకుంటాడేమో అనే భయం వంటి భయం గోచరించింది అతని కళ్ళలో.

అప్పటికీ ఆడుతున్న ముగ్గురు పిల్లలూ తమ ఆటలో, మునిగి వుండిపోయారే తప్ప తలెత్తి చూడలేదు.

'ఎంతటి కాన్సన్ట్రేషన్-ఎంత పట్టుదల- ఏం ధ్యేయం...' మరోసారి అనుకున్నాడు కృష్ణ.

"నీ పేరేవిటి?" అడిగాడు.

"...కృష్ణ" ఇంకా బెదురు పూర్తిగా పోలేదా కుర్రాడిలో—కృష్ణ ప్రశాంతంగా అడిగినా సరే......

"నా పేరు కూడా అదే..." నవ్వుతూ అన్నాడు కృష్ణ.

తిరిగి "నా పేరు కృష్ణ చైతన్యలే......"అన్నాడు.

అతని నవ్వు చూడగానే ఆ కుర్రవాడిలో బెరుకు దాదాపు పోయింది. అతను కూడా నవ్వాడు.

"నా పేరు వట్టి కృష్ణే"

"ఏం చేస్తారు మీరా పాకెట్లు?"

"........."

"ఏం చేస్తారు?" మళ్ళీ అడిగాడు.

మళ్ళీ కొద్దిగా భయం కనబడిందతని కళ్ళలో.

"భయపడకు. నేనేం చెయ్యనులే...ఏం చేస్తారా పాకెట్లు?"

"కొట్లో అమ్ముకుంటాం"

"ఓ...మరి వాళ్ళతో నువ్వాడవేం?"

"......"

"ఏం"

"నాకు...నాకు భయం సార్"

"ఎందుకు? గెలిస్తే ఎక్కువ పాకెట్లమ్ముకోవచ్చుగా?"

"........."

"ఏం? కాదా? ఎక్కువ డబ్బులొస్తే మంచిదిగా?"

"అసలు రాకపోతే కష్టం గదా సర్?"

"ఏవిటి కష్టం...?"

"మా ఇంట్లో నేను పాకెట్లమ్మి తెచ్చేవి, మా అమ్మ అప్పడాలొత్తితే వచ్చేదీ సరిపోయి కాస్త మిగులు తుంది కూడా. నేను ఓడిపోతే తక్కువ పడుతుందిగా?"

"పోనీ...ఒకటి రెండుసార్లు తక్కువ పడితే ఏం? చూడు కృష్ణా... జీవితం వైకుంఠపాళి లాంటిది. తొందరగా మెట్లెక్కి పైకి చేరుకోవడానికి ప్రయత్నించాలి. లేకపోతే జీవితానికి ఎదుగుదల ఉండదోయ్."

ఆ కుర్రాణ్ణి చూస్తే ఎందుకో జాలేసింది కృష్ణకి. ఎలాగోలా అతనిలో ఓ తేజం, ఓ ఛాలెంజ్ కలలిగించా లనిపించింది. అందుకే అన్నాడామాట. ఆ కుర్రవాడు తల ఎత్తి అతనికేసి చాలా సేపు చూస్తూండిపోయాడు.

ఈలోగా ముగ్గురు కుర్రాళ్ళలో ఇద్దరి దగ్గర పాకెట్లన్నీ అయిపోవడంతో లేచారు వాళ్ళు. గెలుచుకున్న కుర్రవాడు హుషారుగా వెళ్ళిపోయాడు. ఓడినవారిలో ఒకడు వీళ్ళ దగ్గరికి వచ్చాడు. అతనిలో ఓడిపోయానన్న బాధ ఏ కోశానా కనిపించలేదు.

"రారా...పోదాం" అన్నాడతను.

కృష్ణపై నుండి చూపులు ఇంకా తిప్పకుండానే అన్నాడు ఆ కుర్రవాడు, "ఏమో సార్...నాకిలాగే బాగుంది... మా అమ్మ చెప్పింది... తృప్తి చాలా అవసరమని."

ఆ మాటని వెనుదిరిగా డా కుర్రవాడు.

వెళ్ళిపోయారు ఇద్దరూ.

ఓసారి నిట్టూర్చి, ఇంట్లోకి నడిచాడు కృష్ణ.

అకారణంగా అతనికి భార్యసీతమీద కోపమొచ్చింది. ఎప్పుడూ తనకి కనిపించడం లేదే, తనతో గడపడం లేదే అని గోలపెట్టి తనని అదుపులో పెట్టాలని ఆమె ప్రయత్నిస్తూ వుండి వుండకపోతే ఈ పాటికి తను ఒకటి కాక మరికొన్ని సంస్థలికి అధిపతి అయి వుండ గలిగే వాడేమో.

అతనింట్లోకి నడిచిన పది నిముషాల్లో ఎప్పట్లాగే తిరిగి ఆ ఇంటి గోడలు మాటల బలానికి అదిరాయి.

ఓ అరగంట అలా అదిరాక చెప్పులేసుకొని తిరిగి విసురుగా బయటికి నడిచాడు కృష్ణ- కృష్ణ చైతన్య.

"ఛీ ఛీ...... క్షణం మనశ్శాంతి లేదు కదా" అనుకుంటూ ప్రపంచంలో అన్నింటి కన్న, అందరికన్నా నిజాయితీగా తన పని తాను చేసుకుపోయేది ఒక్కటే వుంది.

అది ఎప్పట్లాగే తన పని తాను చేసుకుపోతోంది...

క్షణాల్ని, గంటల్ని, రోజుల్ని, వారాల్ని, నెలల్ని, సంవత్సరాల్ని తనలో కలిపేసుకొంటుం......

కాలం......

కాలం అడ్డం వచ్చిన జీవాల్ని కూడా తనలో కలిపేసుకొంది. కొన్ని జీవాల్ని తనతోపాటు పెంచుతూ పోయింది కూడా. సీత కాలగర్భంలో కలిసిపోయింది.

కృష్ణ తన జీవితంలోని యాభై అయిదు సంవత్సరాలని దాటేశాడు.

మార్పు లేకుండా, క్రమం తప్పకుండా మిగిలినవి రెండే రెండు. ప్రకృతి...... నిరుద్యోగ సమస్య.

వ్యాపారంలో బాగా దెబ్బ తిని పూర్తిగా నాశనమైన తండ్రి పూర్తి చేయించగలిగిన డిగ్రీ, నాలుక గీసుకోన డానికి కూడా పనికిరాని స్థితిలో కృష్ణ ఒక్కగానొక్క కొడుకు వాత్సల్య ప్రపంచంలోని నిరుద్యోగుల సంఖ్యను మరో అంకెకి పెంచాడు.

ఆర్థికంగా పూర్తిగా దిగజారిన కృష్ణ కొడుకు ఉద్యోగం కోసం తన మాజీ మిత్రులని నమ్ముకోవలసిన స్థితి ఏర్పడి ఆ నమ్మకం పూర్తిగా తుడిచిపెట్టుకుపోన డంతో మానసికంగా కూడా పూర్తిగా దిగజారిపోయాడు.

గత్యంతరం లేని స్థితిలో దాదాపు తనకు కొంత తెలిసిన, పూర్వాశ్రమంలో తన వ్యాపారంలో ఎదురైన ప్రతి కంపెనీలోనూ స్వయంగా వెళ్ళి కొడుకుకి ఉద్యోగం కోసం ప్రయత్నించసాగాడు కృష్ణ. సాఫీగా సాగుతుందనుకునే కాలం అనుకున్నట్టుగానే సాగితే అది కాలమెందుకు అవుతుంది?

కృష్ణ విషయంలో సరిగ్గా అలాగే జరిగింది.

ఒక్కసారిగా రెండు ఎదురు చూడని సంఘటనలు అతనిని పూర్తిగా 'నిజం' వైపుకి తోశాయి.

ఆనాడు ఎంతో నీరసంగా 'ది డెవలపర్స్' కంపెనీ లోకి అడుగుపెట్టాడు 'కృష్ణ చైతన్య'

అరగంట బయట విజిటర్స్ రూంలో వెయిట్ చేశాక పిలుపొచ్చిందతనికి జనరల్ మేనేజర్ గదినుండి.

లోపల చాలా చల్లగా వుంది వాతావరణం.

జి.ఎమ్. డెస్కు విశాలంగా, అర్ధ చంద్రాకారంగా వుంది. యువకుడే అతను.

"కూర్చోండి" అన్నాడతను.

గది చాలా నీట్‌గా సర్దబడి వుంది.

కూర్చున్నాడు కృష్ణ చైతన్య.

"నన్ను...... శ్రీనాథ్‌గారు పంపారు...... మిమ్మల్ని కలవమని మీకు ఫోన్‌లో చెబుతానన్నారు..." నసిగాడు.

..."అవునవును. మీ అబ్బాయి రాలేదా?" అడిగాడు. "లేదు. ముందు నేనే మిమ్మల్ని కలిసి అసలు వేకెన్సీ వుండే పక్షంలో వాణ్ణి పంపుదామనీ......" తిరిగి నసిగాడు.

"సరే...... రేపు పంపండి ఇంటర్వ్యూకి."

లేవలేదు కృష్ణచైతన్య.

"సార్... ఎంత ప్రయత్నించినా ఉద్యోగం దొరక లేదు. పైసా ఆదాయం కూడా లేదు...... మీరు ఆదుకోకపోతే......" అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"మీరంతగా బాధపడకండి మాస్టారూ, శ్రీనాథ్ గారంతా చెప్పారు. నేను సిన్సియర్‌గా ప్రయత్నిస్తాను. ఓ.కే.?" అన్నాడు జి.ఎమ్.

అంతసేపూ అతను తనని అదోలా తీవ్రంగా, పరీక్షగా చూస్తూండటం కృష్ణ చైతన్య గుర్తించలేదు.

లేచి థాంక్స్ చెప్పి తలుపుకేసి నడిచాడతను.

"ఎక్స్ క్యూజ్ మీ......" పిలిచాడు జి.ఎమ్.

తిరిగి చూశాడు కృష్ణ చైతన్య.

"మీ పేరు...... కృష్ణగారు కదూ?"

అవునన్నట్టు తల వూపాడు.

జి.ఎమ్. ముఖంలో అదోరకం ఆనందం కనిపించింది. లేచి నిలబడ్డాడు అతను.

"ఇందాకణ్ణుంచి మిమ్మల్నెక్కడో చూశానే అని ఆలోచిస్తున్నాను. మీ ఇల్లు సంతోష్ నగర్‌లో కద్సార్?"

తిరిగి అవునన్నట్టు తల వూపుతూ అతనికేసి పరీక్షగా చూశాడు. ఈ వ్యక్తిని తానెక్కడా చూసినట్టు లేదే అనిపించింది అతనికి.

"మీరు నన్ను గుర్తుపట్టడం కష్టం సార్. కాని - ఒక్కసారి ప్రయత్నించండి...... పదిహేన్నేళ్ళ

క్రితం...... నేను మరికొందరి మిత్రులతో మీ ఇంటి కెదురుగా...... చేతిలో పాలపాకెట్లతో...... సార్ నా పేరు కూడా మీ పేరే... కృష్ణ.''

అప్పుడు వెలిగింది కృష్ణచైతన్యకి.

......ఎందుకూ కొరగాకుండా పోతాడని తాననుకున్న కృష్ణ ఇంత ఎదిగాడా?

''కూర్చోండి''.

కూర్చున్నాడు తిరిగి.

కూల్ డ్రింక్స్ తెప్పించాడు కృష్ణ.

''పాలపాకెట్లమ్ముకున్న వాడేవిటి? ఓ కంపెనీకి జి.ఎమ్. ఏవిటి? ఇది సినిమా కాదే అని ఆశ్చర్యపడుతున్నారా?''

''కాదు...... కాని ఏమాత్రం ఛాలెంజీ, రిస్కూ లేని నువ్వేమిటి ఇంతలా ఎదగడమేవిటి అని అబ్బురపడుతున్నాను.'' అన్న మాటల్ని బయటికి అనలేదు కృష్ణచైతన్య.

''ఆశ్చర్యం ఏమీ లేదు సార్, ఇందులో ఒక రకంగా నేనీ స్థితికి చేరుకోవడానికి మీరే కారకులు.''

''నేనా?''

''అవును''.

''అదెలా''?

''ఆ రోజు మీరు నాతో అన్న మాటలు నాకే తెలియకుండా నాలో అదోరకం ఉత్తేజాన్ని కలిగించాయి. మా అమ్మ చెప్పింది తప్పనిపించింది. మర్నాడే నేనూ మా వాళ్ళతో కలిసి ఆడాను......కాని ఓడిపోయాను.''

క్షణం ఆగి తిరిగి చెప్పసాగాడతను. ''ఆ ఓటమి నాలో కనువిప్పు కలిగించింది. అమ్మ మాటల్లోని యదార్థం ఆ రోజు రాత్రి కనిపించింది నాకు పైసా లేకుండా ఇంటికి తిరిగొచ్చి అమ్మను చూసినప్పుడు. ఆ తరువాత నేనెప్పుడూ ఆడలేదు. కాని- మీరు చెప్పిన వైకుంఠపాళి నిర్వచనం మరోలా అర్థమయ్యింది నాకు. నిజమే సార్, జీవితం వైకుంఠపాళి లాంటిదే. కాని...... అన్ని మెట్లూ త్వరగా ఎక్కి పైకి చేరుకుంటే పైనున్న పెద్ద పాము కాటుపడి మళ్ళీ ప్రారంభించిన చోటికే చాలాసార్లు చేరుకోవలసిన అవసరం రావచ్చు. అది ఆట కాబట్టి ఎన్నిసార్లన్నా అలా పైకి వెళుతూ వుండగలం. కాని జీవితంలో అలా మళ్ళీ మళ్ళీ ఓటమి ఎదురైతే మనిషి అయి అసలేమీ చేయలేని స్థితికొస్తాడు...... మా రంగడిలా......

''రంగా ఎవరూ?''

'వాడే...... దాదాపు ప్రతీ రోజూ ఆటలో పాల పాకెట్లన్నీ గెలుచుకొని వెళ్ళేవాడు.

''ఏమయిందతనికి?''

''ఆత్మహత్య చేసుకున్నాడు.''

ఓ రెండు క్షణాలు అలా చూస్తూండిపోయి, చివరికి గొంతు సర్దుకొని అడిగాడు చైతన్య.

''ఎందుకు''?

''మనశ్శాంతిలేక...... సినిక్ అయిపోయి.''

నిముషం మౌనంగా వున్నారిద్దరూ.

కూల్ డ్రింక్స్ పూర్తయ్యాయి.

''నేను రోజూ సంపాదనతోనే తృప్తిపడడంతో కోరికలు అనవసరమైన ఆశలూ నా దరికి రాలేదు. పైసా పైసా కూడబెట్టే వీధి దీపాల్లో చదువుకొని డిగ్రీ పూర్తి చేశాను. ఏనాడూ అమ్మగాని, నేను గాని ఖాళీ కడుపులతోనూ, కుతకుతలాడే మనసుతోనూ పడుకోలేదు.

డిగ్రీ కాగానే చిన్న షాపులో కొన్ని రోజులు పద్దులు రాశాను. తరువాత ఓ చిన్న కంపెనీలో సేల్స మేన్‌గా చేరాను.

బాగా పని చేశాను - నిస్వార్థంగా...... సేల్స్ రిప్రజెంటేటివ్‌నీ టార్గెట్స్ అందుకోవడం, అధిగమించడంతో సేల్స్ ఆఫీసర్‌నీ కాగలిగాను...... ఆ తరువాత ఇదిగో ఈ కంపెనీలో సేల్స మేనేజర్‌గా ఆఫరొస్తే చేరి జనరల్ మేనేజర్‌నీ అయ్యాను. అయితే వైకుంఠపాళిలోని పై మెట్టు మీద దృష్టి నిలపలేదు నేను. నా తరువాతి గడి పాము తల వున్నది కాకుండా వస్తే చాలనే జాగ్రత్తతో వుండి వచ్చేశాను. అన్నింటినీ మించి, తృప్తి, మనశ్శాంతి వుండడంతో మనస్ఫూర్తిగా పనిచేస్తూ ఎక్కువ విజయాలు సాధించగలిగాను.''

చాలాసేపు ఏమీ మాట్లాడలేదు కృష్ణ చైతన్య.

నిజమే...... ఓ సంస్థ అధిపతినని మురిసిపోయాడొకప్పుడు తను. కాని ఏం సాధించగలిగాడు???

ఒక్కరోజు...... కనీసం ఒక్క క్షణమైనా సీతని సుఖపెట్టలేదు......

తనైనా సుఖపడ్డాడా? లేదు...... అసలు మన శ్శాంతి అనేది ఎలా వుంటుందో తనకి తెలీదు.

పాండవుల వనవాసం కొన్ని సంవత్సరాలే......

కాని తను అనుక్షణం వనవాసమే చవి చూశాడు.

కడుపునిండా భోంచేసి, హాయిగా, ప్రశాంతంగా ఎన్ని రోజులు పడుకోగలిగాడు తను???

''పెళ్ళయ్యిందా?'' అడిగాడు.

''ఆ... పాపకి మూడేళ్ళు'' హాయిగా నవ్వాడు కృష్ణ.

''పేరు?''

''నా భార్య పేరు శాంతి.''

''పాప పేరు...''

చిన్నగా నవ్వాడు కృష్ణ.

''తృప్తి''...

లేచాడు చైతన్య... ''వెళ్ళొస్తాను... సార్.''

''నన్నుసార్ అనకండి...... నాకదోలా వుంటుంది. అన్నట్టు మీ అబ్బాయిని రేపే పంపించండి.''

''పంపిస్తాను బాబూ. అంతేకాదు. ఎలాగైనా వాడికి నీ దగ్గర ఉద్యోగం ఇప్పిస్తే నా అదృష్టంగా భావిస్తాను. జీతం ఎంతైనా ఫరవాలేదు. నీ దగ్గర అతను చేరాలి.''

ప్రశ్నార్థకంగా చూశాడతని వైపు కృష్ణ.

తలవంచుకున్నాడు కృష్ణచైతన్య.

''మరేం లేదు బాబూ...... ఉద్యోగం లేక ఖాళీగా కూర్చోవడం ఎందుకని ట్యూషన్స్ చెబుతున్నాడు మరో ఫ్రెండ్‌తో కలిసి. ట్యూషన్స్‌కి వచ్చే పిల్లల్ని బొమ్మా బొరుసా వేసి ఇద్దరూ పంచుకోవడం చూశాను నిన్న...... నిన్న ఆ దృశ్యం చూసి గర్వపడ్డాను పైకొస్తాడని. ఈ రోజు... ఈ రోజు అది తలచుకొని సిగ్గుపడుతున్నాను. భయపడుతున్నాను. ప్లీజ్... ఎలాగైనా వాడికి నీ దగ్గరే ఉద్యోగం ఇవ్వు బాబూ...... రేపే పంపిస్తా.'' గొణుక్కుంటూ నెమ్మదిగా బయటికి వెడుతున్న చైతన్యకేసి చూస్తూండిపోయాడు కృష్ణ. అతని కళ్ళు చెమ్మగిల్లాయి.

## వీరత్వం

సైనికులందరూ యుద్ధంలో తమ గొప్పతనాలు కమాండర్‌కు వినిపిస్తున్నారు.

ఓ సైనికుడు అన్నాడు — ''నేను శత్రు సైనికుని కాళ్ళు నరికేశాను.''

''కాళ్ళు ఎందుకు? తల నరక్కపోయావా?'' కమాండర్ అడిగాడు.

''తల ముందుగానే నరకబడి వుంది.''

— కె.రాజ్యలక్ష్మి



## మాయ మనసు

వారం రోజుల బట్టీ లేవడం లేదు గోపాలావు. తనిని ముప్పై ఏళ్ళ వయసులో! ఇలా అస్వస్థత పాలై, మూలుగుతూ పడకవేయడం ఇదే ప్రథమం. పేపర్ చదివే ఓపికలేదు. నిలబడితే చాలు నీరసంతో కళ్ళు గిర్రున తిరిగి, చీకట్లు కమ్మేవి. కడుపులోకి ఏమీ పోవడం లేదసలు.

వైద్యుడి ప్రావీణ్యత గురించి అనుమానం అనవసరం. రక్తపరీక్ష, మూత్ర పరీక్ష... వగైరాలతో, రోగాన్ని 'డయాగ్నైజ్' చెయ్యడానికి కుస్తీ పడుతున్నాడు.

ఎప్పుడు అమితోత్సాహంతో-పిడిరాయిలా వుండే తనకీ దుస్థితి దాపురించిదేవిటి...?

ఈ పరీక్షేమిటి తనకి? ఈ వెధవ యాతన కంటే ఒక్కసారి ప్రాణం పోతే ఎంత హాయి!?

అనారోగ్యం కలిగించిన వైరాగ్యం అది.

**  **  **  **

వారం తర్వాత...

గోపాలావు మళ్లీ మునుపటి మనిషి... కాదు, కాదు, రెట్టించిన ఉత్సాహం, ద్విగుణీకృతమైన చలాకీ తనంతో తుళ్ళిపడుతున్నాడు.

'కాలీగ్' రాఘవరావుకి ప్రమోషన్ రావడంతో ఆ 'అకేషన్ని' 'బాంబె బార్'లో ఘనంగా జరుపుకుంటున్నారు.

గోపాలావు ఎంతో ఇష్టంగా 'బీర్' సిప్ చేస్తూ, ఎర్రటి చికెన్ వేపుడు ఆత్రంగా తినేస్తూ- 'సెక్సీ' జోకులతో మిత్ర బృందాన్ని అలరిస్తున్నాడు.

'ఈ జీవితం దేవుడిచ్చిన వరం, బ్రదర్స్! ప్రతి క్షణాన్ని సద్వినియోగపర్చుకుంటూ... ఆనందాలు జుర్రుకుని, సుఖాల్ని పిండుకోవాలి.

దేవుడు నన్ను వరం కోరుకొమ్మంటే- వెయ్యేళ్ళ ఆయుర్దాన్ని కోరుకుంటాను...' అంటూ గడ, గడా మాట్లాడేస్తుంటే- అతనిలోని 'మాయమనసు' పిచ్చివాడా... అని జాలిపడ్తోంది.

అవధానుల సుధాకరరావు

తెలుగు జ్యోతి ప్రతీ తెనుగింట
వెలిగించే బాధ్యత మనందరిది.

(మ్యాజెర్స్ కథల పోటీ మంచి సాధారణ ప్రచురణకు ఎంపిక చేసిన కథ)

“ఏంటే మీ తమ్ముడు మొన్న ఆఫీసు పని మీద మన ఊరొచ్చి కూడా మనింటికి రాకుండా వెళ్ళిపోయాడన్నమాట. ఏమిటి అతని ఉద్దేశం? అతనికి అన్న- వదినలు అక్కర్లేదా? ఎంత టైము లేకపోతే మాత్రం కనీసం ఒక్కసారి కనపడి వెళ్ళొచ్చుగా! ఒక్కపూట భోజనం చేసి వెళ్ళేంత టైముదొరకదా ఏమిటి? ఈసారి, మీరు విశాఖపట్నం వెళ్తే మీరూ మీ తమ్ముడిలాగే మీ ఆఫీసు పనేదో చూసుకురండి గాని మీ తమ్ముడింటికి వెళ్తే ఊరుకోను” అంది శ్రీమతి టిట్ ఫర్ టాట్ అన్నట్టు.

శ్రీమతి చెప్పిన దాంట్లోనూ కొంత నిజం లేకపోలేదు. విశాఖపట్నం నుండి హైదరాబాదు వచ్చినవాడు ఏదో టైములో వీలు చూసుకుని అన్న వదినలనుచూసిపోతే ఎంత బాగుంటుంది? ఏమైనా అంటే ప్రొద్దున గోదావరి కొచ్చి సాయంత్రం గోదావరికి వెళ్ళిపోయానన్నయ్యా అంటాడు. మధ్యకాలమంతా ఆఫీసు పనితోనే గడిచిపోయిందంటాడు.

వాడు చెప్పేది నిజమే. వాడి ఆఫీసుకు- మా ఇంటికి పధ్నాలుగు కిలో మీటర్ల దూరం. సిటీ బస్సు పట్టుకుంటే కనీసం గంట ప్రయాణం. రానూ పోనూ రెండు గంటలు. ఓ గంట ఉభయ కుశలోపరి. వెరసి మూడు గంటలు. హైదరాబాదులో వాడుండేది పది గంటలు. అందులో మూడు గంటలు మా కోసం వెచ్చించటమంటే కష్టమే మరి. అందుకనే వీలనప్పుడు గప్‌చిప్‌గా వచ్చి వెళ్ళాలి. దండోరా వేస్తున్నట్లు ‘మీవూరొచ్చానహో’ అంటూ ఉత్తరం వ్రాస్తాడు. అక్కడే దొరికిపోతాడు. సొంత తమ్ముడు కదాని తనెంత అడ్జస్ట్ అయినా ఈ లేడీస్‌కి నచ్చజెప్పడం అంత సులువైన పని కాదు.

* * *

“మీరు మాత్రం మీ తమ్ముడింటికి వెళ్తే ఊరుకోను. అన్న- వదినమీద గౌరవం అతనికి లేనప్పుడు మీరెందుకు అతనింటికి వెళ్ళాలి? అతనికి మనం అక్కర్లేనప్పుడు మనమూ అలానే వుండాలి. మీరు మాత్రం...” ఆటో ఎక్కేంతవరకూ శ్రీమతి చెవిలో జోరీగలా రొద చేస్తూనే వుంది.

ట్రైనులో ప్రయాణం చేస్తున్నంతసేపూ నాకు ఇదే ఆలోచన. తమ్ముడింటికి వెళ్ళటమా? వెళ్ళక పోవటమా? వెళ్ళకపోతే అన్నయ్య రాలేదని వాడు బాధపడడూ? వాడికి అన్న- వదినల మీద గౌరవం లేకపోవడమేమిటి? ఏదో వీలవక ఇంటికి రాలేక పోయినంత మాత్రన ప్రేమ లేదనుకుంటే ఎలా? అసలీ రోజులే అలా తయారయ్యాయి. కంప్యూటర్లు వచ్చాయన్నమాటే గాని, మనిషి జీవితం మునుపటికన్నా క్షణం తీరిక లేకుండా తయారయ్యింది. ఎప్పుడూ బిజీగానే వుండాల్సొస్తోంది. శరీరానికి- మనస్సుకు రెంటికీ విశ్రాంతి కరువయ్యింది. మనిషి జీవితం యాంత్రికంగా తయారైంది. రక్తసంబంధీకుల మధ్య కూడా రాకపోకలు తగ్గాయి. ప్రేమానురాగాలు సన్నబడ్డాయి. మొక్కుబడిగా క్షేమ సమాచారాలు తెల్పుతూ అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాసుకోవడాలు, ఏ శుభకార్యం లోనో కల్సుకున్నప్పుడు ఒకర్నొకరు చూసుకోవడాలు- పలకరించుకోవడాలుతప్పిస్తే నిజమైన మమతానురాగాలు కొరవడ్డాయి. ఒకరింటికి వెళ్ళాలంటే సంకోచం- మనింటికి ఎవ్వరైనా వస్తున్నారంటే భయం. ఆర్థిక ఇబ్బందులు- ఇరుకు కొంపలు- రేషన్ సరుకులు- పెరుగు తున్న ధరలు- ఇవన్నీ కలిసి మనిషికి- మనిషికి మధ్య దూరాన్ని పెంచాయి. అయినా సరే సంతాలు- సట్టం పులు వదలం. ఫలానా అప్పుడు పిలిస్తే రాలేదనో- ఫలానా ఫంక్షన్‌కి మమ్మల్ని పిలవలేదనో దెప్పుళ్ళు- తప్పు పట్టడాలు- పిలవకపోతే పోయారు- ఖర్చు తగ్గిందని మనసులో అనుకుంటూనే. హిపోక్రసీ. మనసులో ఒకటి- మాటలో వేరొకటి. రోజులు మారాయి. మనుషులూ మారారు మరి.

ఎంతకూ ఆలోచన తెగడం లేదు. తమ్ముడింటికి వెళ్ళడమా? వెళ్ళకపోవడమా? అన్నదమ్ముల మధ్య పట్టింపులేంటి? కాని శ్రీమతికి తెలిస్తే? ఎలా తెలుస్తుంది? ఎలా ఏమిటి? తమ్ముడే రాస్తాడు. అన్నయ్యా మొన్న నువ్వు ఇంటికొచ్చినప్పుడు ఫలానాది మర్చిపోయావనో- మరేదో రాస్తాడు. వాడికి కపటం తెలీదు. ఫ్రాంక్‌గా వుంటాడు. ఈ రోజుల్లో అలా వుంటే సనికిరారు. ప్రతి మనిషిలో ఎంతో కొంత హిపోక్రసీ వుండాలి. డిప్లొమసీ రావాలి. అబద్ధం ఆడడం అవసరాన్ని బట్టి తప్పదు. అంటే లౌక్యం తెలియాలి. లేకపోతే ఇంతే సంగతులు!

ఇంటి దగ్గర ఆటో దిగుతుంటే శ్రీమతి ఎదురొచ్చి బ్రీఫ్ కేసు అందుకుంటుందేమోనని భయపడ్డాను. అలా జరగలేదు. నేనే వెళ్ళి తలుపు కొట్టాక కాని శ్రీమతి తలుపు తెరవలేదు.

నన్ను చూసి “అప్పుడే వచ్చేశారా- ఎనిమిదైతే కాని రారనుకున్నా” అంది శ్రీమతి.

“మే ఫస్ట్ నుంచి ట్రైన్ టైమింగ్స్ మారినయ్‌గా” అన్నాను సోఫాలో కూర్చుంటూ.

“ఏమిటి సంగతులు? మీ తమ్ముడు- మరదలు కులాసానా?” అంది.

తమ్ముడింటికి వెళ్ళొద్దని ఆర్డరేసిన శ్రీమతి ఇలా అడుగుతుంటే ‘ఓహో నన్ను టెస్టు చేస్తుంది కాబోలను కున్నాను.

“ఏం మతిగాని పోయిందా? నువ్వంతగా చెప్పాక తమ్ముడింటికి ఎలా వెళ్తాననుకున్నావ్?” గట్టిగానే అడిగాను.


“పోనీ ఫోనులో మాట్లాడొచ్చుగా?”

“ఏం తిక్కగా వుందా? వెళ్ళొద్దన్నది నువ్వే! ఫోన్లో మాట్లాడకపోయారా అనేదీ నువ్వే. ఏదో ఒక మాట మీద వుండాలి” విసుక్కున్నాడు.

“ఓహో- మీరూ మీ తమ్ముడిలాగానే మాట్లాడుతున్నారే. అతనంటే చిన్నవాడు. మీరు కూడానా! అయినా నేను వెళ్ళొద్దంటే మాత్రం మీ తమ్ముడింటికి వెళ్ళడం మానేస్తారా? వదిన పరాయిది కనుక అలా చెప్పింది అనుకోరూ? నా మాట మీద మీరు మీ తమ్ముడింటికి వెళ్ళడం మానేస్తే మీ ఇంగితం ఏమైనట్టు? మీరేదో తెలివైన వారనుకున్నాను. అంత దూరం వెళ్ళి సొంత తమ్ముణ్ని చూడకుండా వచ్చారంటే మీకు మీ తమ్ముడి మీద ఎంత ‘ఎఫెక్షన్’ వుందో అర్థం అవుతూందండీ! మొగుడు పెళ్ళాం మాట వినొచ్చు. కాదనను. కాని మంచి- చెడు విచక్షణ వుండాలి మగాడన్నవాడికి. మీకంటే నేనే నయం. ఆవేశంలో కోపం వచ్చినా, తర్వాత అర్థం చేసుకోగల్ను. మీలా బండరాయిని మాత్రం కాను!”

శ్రీమతి కళ్ళల్లో నీళ్ళు. నాకేం పాలుపోవడం లేదు. ఈ ఆడవాళ్ళను అర్థం చేసుకోవడం ఎవ్వరి తరం కాదు. “ఔనంటే కాదనిలే- కాదంటే ఔననిలే” అని ఊరికే అన్నాడా సినీ కవి! ప్రతిదీ చాలా సెన్సిటివ్‌గా ఆలోచిస్తారు. సెంటిమెంట్స్‌తో ముడిపెడ్తారు. కోపం నటం

(Contd. P.21)



# Independent Travel Services

**We Handle:**

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant

సీరియల్ ఇందుప్రియ



పొడిబండ్ల విజయలక్ష్మి

ం ం ం

సింగపూర్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ప్రియాదేవికి లౌంజ్‌లోనుంచి చేయి వూపుతున్న యువకుడు కనిపించగానే నవ్వుతూ తనూ చేయి వూపుతూ వసుధకు ఆ యువకుడిని చూపించింది.

ఆమెవైపు చూసి పలుకరింపుగా నవ్వి చెయ్యి వూపాడు. అప్రయత్నంగానే చిరునవ్వుతో చేయి వూపింది వసుధ....

కస్టమ్స్ చెకింగ్ పూర్తయి బయటకు రాగానే తన కారుదగ్గరకు తీసుకెళ్ళాడు. సామాను కారులో పెట్టించి బ్యాక్ డోర్ ఓపెన్ చేసి వసుధను కూర్చోమన్నాడు. ఫ్రంట్ డోర్ ఓపెన్ చేసి

"రండి ఆంటీ...." అన్నాడు.

మౌనంగా అతని ప్రక్కన కూర్చుంటూ

"వసూ! నీ దగ్గరకూడా ఓ రహస్యం దాచివుంచాను. మరోలా అనుకోకు....నీ ఫ్రెండు ఇందు ప్రక్కన నటిస్తున్న హీరో మనోహర్ యితనే....

"నమస్తే" అంటూ చేతులు జోడిస్తున్న వసుధ రెండు చేతులూ కలిపి తన చేతిలోకి తీసుకుంటూ

"ఆంటీ ఇంకా సస్పెన్స్ ఎందుకు? ఇప్పటికే ఇందు దగ్గర నా రహస్యాన్ని దాచడానికి నానా అవస్థా పడుతున్నాను. మీకిచ్చిన మాట కోసం నోరు విప్పలేక....ఆమె బాధపడుతున్నా చూస్తూ మౌనంగా వుండటం నాకు అసాధ్యంగా వుంది. ఈ నాటకానికి తెర దించవలసిన సమయం ఆసన్నమైంది అది మీ చేతులమీదుగానే జరగాలని యింత కాలం ఆగాను. మీరే చెప్పేయండి"

"ఇంక ఎవ్వరూ చెప్పఖ్ఖర్లేదు కృష్ణా! నిన్ను చూడగానే నాకను మానం వేసింది. ఇప్పుడు నీ మాటలతో కన్‌ఫర్మ్ అయింది. నువ్వు మా కృష్ణవే కదూ? ' అంటున్న వసుధ చేయి మృదువుగా నొక్కి వదిలేశాడు కృష్ణ.

వసూ! ఇందును అనుక్షణం కాపాడాలంటే అది ఒక్క కృష్ణవల్లే సాధ్యమని ఎప్పుడో గ్రహించాను. అందుకే ఇందును గురించి కృష్ణ గురించీ సిద్ధూ ద్వారా విన్న నేను కృష్ణను రప్పించి అతనితో మాట్లాడాను. కాశ్మీర్‌లో ఓ ప్రమాదంనుంచి కృష్ణే తప్పించాడు. సింగపూర్ పిక్చర్ అనగానే నాకెందుకో భయం వేసింది ఇందుకు భద్రత లోపిస్తుందని పించింది. కొన్ని దుష్టశక్తులు అందుకు ప్రయత్నిస్తున్నట్లు నాకు రూఢిగా తెలుసు. ఏ ఆడపిల్లా నా కళ్ళముందు మోసపోవడం నాకిష్టం లేదు. నేను పిల్లలు లేని గొడ్రాలినే కావచ్చు. కానీ నాలో మాతృహృదయం వుంది. ఓ బిడ్డను పోగొట్టుకొన్న తల్లిని నేను. ఆ పోగొట్టుకున్న బిడ్డ ఆడో మగోకూడా తెలుసుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఓ నర్సింగ్‌హోమ్‌లో నర్సు అజాగ్రత్తవల్ల కుక్క ఎత్తుకుపోయింది. "ఆ మాటలంటున్నప్పుడు ప్రియాదేవి కంఠం రుద్ధమైంది. తనని తాను కంట్రోలు చేసుకుంటూ "ఇందుప్రియలో నా కన్న బిడ్డను చూసుకున్నాను. నాతో ఛాలెంజ్ చేసిన ఆ వ్యక్తికి గుణపాఠం నేర్పాలనుకొని సింగపూర్‌లో చిత్రం నిర్మించాలనుకునే నిర్మాతకు పెట్టుబడి పెట్టి ఆ చిత్రంలో హీరోగా నటించమనీ ఆ విధంగా తన ఇందూని తనే రక్షించుకోవచ్చనీ కృష్ణకు నచ్చ చెప్ప వప్పించాను. ఎవరికీ అనుమానం రాకుండావుండటం కోసం కృష్ణను ముందే సింగపూర్ పంపి మనోహర్‌గా రూపం మార్చుకొని వారికి స్వాగతం పలికేలా చేశాను"

"ఆంటీ! ఇందుమీద అంత కక్ష వున్న వ్యక్తి ఎవరు?"అంటున్న వసుధకు సమాధానం కృష్ణనుంచి వచ్చింది.

"వసూ! ఆ నిజాన్ని వింటే నువ్వు ఆశ్చర్యపోతావు ఆ వ్యక్తి ఎవరో కాదు మీ నాన్నగారు"

"కృష్ణా! ఏమిటి మీరంటున్నది మా నాన్నగారికి ఇందుపై కక్షా?"

"ఇందుపై కాదమ్మా! నామీద. నామీద కక్షతో ఆ అమాయకు రాలిని బాధపెట్టాలనుకున్నాడు. నేను ఇంతక్రితం నా గతం గురించి చెప్పినప్పుడు నా వినాశనానికి కారణభూతుడైన వ్యక్తి రావు అని చెప్పాను గుర్తుందా ఆ రావు ఎవరో కాదు నారాయణరావే...."

కారు హోటల్ చేరగానే సామాను రూమ్‌లో పెట్టించి మనం హాస్పిటల్‌కు వెళ్ళబోయే ముందు మరి కొన్ని విషయాలు మీకు చెప్పాలి ఆంటీ ..." అంటూ సింగపూర్ వచ్చిన దగ్గరనుంచీ జరిగిన సంఘటనల్లూ.... చివరికి నారాయణరావు తలపెట్టిన ద్రోహం....దాని ఫలితంగా ఇందుకు ప్రాణాపాయ పరిస్థితి కలగటం....అనుకోని పరిస్థితుల్లో తామిద్దరూ ఒక్కటి కావడం....ఆ తర్వాత నారాయణరావు యాక్సిడెంటూ హాస్పిటల్‌లో అతను చెప్పిన ఇందుప్రియ జన్మరహస్యం.... అన్ని విషయాలూ చెప్పాడు కృష్ణ. వింటున్న శ్రోతలిద్దరి కళ్ళూ నజలలయ్యాయి.

రుద్ధమౌతున్న కంఠంనుంచి అతి ప్రయత్నంమీద మాట పెగల్చుకొని

"బాబూ! కృష్ణా.... నా ఇందు....నా ఇందు.... యిప్పుడెక్కడ వుంది బాబూ?"

తన కోరికమీద రాత్రే ఒబ్రాయ్ హోటల్‌కు మార్చాను ఆంటీ.... తనకు ఈ విషయాలేమీ చెప్పలేదు. జరిగిన సంఘటనకు షాకు తిన్నట్లయింది. ఏ అఘాయిత్యం చేస్తుందోనని భయపడి నిర్మాత పాపారావు చిత్రం పూర్తి చేసి వెళ్ళాల్సిన బాధ్యత గుర్తు చేశాను. తనవల్ల మరొకరికి లక్షల రూపాయల నష్టం కలగటం ప్రియ యిష్టపడదని తెలుసు. అందుకే ఆ మాటలతో ఆమెను కట్టేశాను. కానీ....నేనే కృష్ణననీ.... జరిగినదాన్ని గురించి బాధపడవద్దనీ చెప్పే అవకాశం లేక మీకిచ్చిన మాటకోసం మౌనం వహించి తన బాధను చూడలేక నరకం అనుభవించాను. ఎలా చెబుతారో ఎలా ఓదారుస్తారో ఆ బాధ్యత తమకే వదిలేశాను వద్దన్నా వినకుండా ఈరోజు షూటింగ్ స్పాట్‌కు వెళ్ళింది. తన సోలో షాట్స్ తీసుకొమ్మని చెప్పిందట. టైగర్ గార్డెన్స్‌లో వున్నారు యూనిట్ అంతా" అంటున్న కృష్ణతో "కృష్ణా! ముందు కారు టైగర్ గార్డెన్స్‌కు పోనివ్వు. ఆంటీకి ఇందును చూడాలని ఎంత ఆత్రంగా వుంటుందో నాకు తెలుసు. కన్న కూతురిలాంటి ఇందుపై అత్యాచారం చేయ సంకల్పించిన వ్యక్తి తండ్రైనా క్షమార్హుడు కాదు అతని ముఖం చూడాలని లేదు నాకు" అంటూ ఏడుస్తున్న వసుధను దగ్గరకు తీసుకొని తన పవిటచెంగుకో ఆమె కన్నీళ్ళు తుడుస్తూ

"వసూ! కన్న తండ్రి రాక్షసుడైనా కన్న బిడ్డలు క్షమించగలగాలి. అతని తప్పు అతను తెలుసుకొని పశ్చాత్తాపపడుతున్నాడు. పశ్చాత్తాపాన్ని మించిన ప్రాయశ్చిత్తం లేదు. నా బిడ్డను యిన్నాళ్ళూ నాకు దూరం చేసినా ఆ బిడ్డను సజీవంగా నాకు అందిస్తున్న నారాయణరావును నేను క్షమించగలను. నీ మూలంగానే నా ఇందు యింతకాలం సురక్షితంగా వుండగలిగిందని నా నమ్మకం. కృష్ణలాంటి జీవిత సహచరుడిని చేసుకొమ్మని నీ ప్రోద్బలం లేకపోతే నా జీవితంలాగే ఇందు జీవితం మారి వుండేది అలా కాకుండా కాపాడిన నీకు ఏమిచ్చి ఋణం తీర్చుకోగలను నేను? పదమ్మా ముందు హాస్పిటల్‌కు వెళదాం....పద్దెనిమిది సుదీర్ఘ సంవత్సరాలు ఓపిక పట్టిన నేను మరో గంట ఓపిక పట్టలేనా?

పద కృష్ణా" అంటూ లేచిన ఆ అమృతమయి ప్రియాదేవిని కౌగిలించు కొని భోరున ఏడ్చింది వసుధ.

ముగ్గురూ హాస్పిటల్‌కు వెళ్ళారు.

"రాత్రి పరిస్థితి మరీ ప్రమాదంగా తోచడంతో ఆపరేషన్ చేసేశాం....హి ఈజ్ లక్కీ. ప్రాణానికి ఏమీ ప్రమాదం లేదు, కానీ కొన్నాళ్ళవరకూ అతను మాట్లాడలేరు" అంటున్న డాక్టర్ సాగర్ మాటలు వింటూ రూమ్‌లోకి నడిచారు. బెడ్‌దగ్గరకు వెళ్ళిన వసుధ, కృష్ణ హెచ్చరించడంతో తండ్రి చేతిమీద చేయి వేసి "నాన్నా! నాన్నా" అని పిలిచింది.

కళ్ళు తెరిచిన నారాయణరావు ఎదురుగా వసుధను చూసి ఆనందంగా కృష్ణవైపు తిరిగాడు. కృష్ణ ప్రక్కనే నిలబడివున్న ప్రియాదేవిని చూసిన నారాయణరావు కళ్ళవెంట నీళ్ళు ధారగా కారాయి

మౌనంగా అతన్ని సమీపించిన ప్రియాదేవి నెమ్మదిగా అతని చేయి చేతిలోకి తీసుకొని స్నేహపూర్వకంగా నొక్కింది.

అప్పటివరకూ ప్రియాదేవి క్షమించగలదని అనుకోని నారాయణ రావు రెండు చేతులూ జోడించాడు.

"మీరు రెస్ట్ తీసుకోండి. మేం ఇందు దగ్గరకు వెళ్ళివస్తాం" అంటున్న ప్రియాదేవినుంచి దృష్టి కృష్ణవైపు మరల్చి చెప్పావా? అన్నట్లు చూశాడు. అది అర్థం చేసుకున్న ప్రియాదేవి "కృష్ణ అన్ని విషయాలూ చెప్పాడు" అనడంతో కృష్ణవైపు చూశాడు.

"గడ్డం నవరించుకుంటూ మనోహర్ కాదా!" అన్నట్లు సైగ చేయడం చూసి

"కృష్ణే మనోహర్....మనోహరే కృష్ణ" అంది ప్రియాదేవి.

"ఆయనకు రెస్ట్ అవసరం డోంట్ డిస్టర్బ్ హిం" అని డాక్టర్ సాగర్ చెప్పడంతో ముగ్గురూ మళ్ళీ వస్తామని చెప్పి బయటకు వచ్చారు. కృష్ణ గడ్డం, గ్లాసెస్ తీసేశాడు.

ం ం ం

కారు సరాసరి హైగర్ గార్డెన్స్‌వైపు సాగిపోయింది. అక్కడ ఒక ఎమోషనల్ సీన్‌లో నటిస్తున్న ఇందు వాళ్ళ రాకను గమనించలేదు.

దూరంగా నిలబడి ఇందును చూస్తున్న ప్రియాదేవి కళ్ళు ఆవి రామంగా వర్షిస్తున్నాయి.

నా రక్తంలో రక్తం ... నా పాప.... నా రాజా ప్రతిరూపం ఈ ఇందు. ఇన్నాళ్ళకి నాకు లభించింది. అనుకుంటుండగానే దూరంనుంచి వాళ్ళను చూసిన పాపారావు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"మేడమ్! మీరెప్పుడు వచ్చారు? రండి రండి" అంటూ అతని హడావుడి చూసి తిరిగి చూసిన ఇందు కళ్ళనిండా నీళ్ళు తిరిగాయి ప్రియాదేవిని చూడగానే. కానీ వున్న చోటునుంచి కదలలేదు. ప్రియాదేవే ఇందుకు దగ్గరగా వెళ్ళింది.

ఆశ్చర్యంగా నోరు వెళ్ళబెట్టి చూస్తున్న యూనిట్ సభ్యులందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూ అంత డిగ్నిఫైడ్‌గా వుండే ప్రియాదేవి ఒక్కసారిగా ఇందును అక్కున చేర్చుకొని బేలగా రోదించడం చూసిన అందరి కళ్ళూ చెమర్చాయి.

తనని ఓదార్చాల్సిన ఆంటీ బేలగా ఆక్రోశించడం చూసిన ఇందు కళ్ళనుంచి ముత్యాలసరాల్లా తెగి పడుతున్నాయి కన్నీళ్ళు.

ఆ దృశ్యం చూసిన దిలీప్ "ప్యాకప్" అనేశాడు.

జరుగుతున్నదేమిటో తెలుసుకునేలోపల ఎవరికి వాళ్ళు కార్లలో సర్దుకున్నారు.

ఒబ్రాయ్ హోటల్‌కు కారు చేరేలోపల వసుధ ఇందుతో ప్రియాదేవి ఎవరో కాదని ఇందు తల్లేనని చెప్పింది.

"అమ్మా" మొట్టమొదటిసారిగా ఇందు నోటివెంట విన్పించిన ఆ పిలుపు ప్రియాదేవి హృదయంలో కోటి వీణలను మ్రోగించినట్లయింది. ఆనందపారవశ్యంతో ఆమెకు నోటంట మాట రావడం లేదు. ఆమె అవస్థ చూసిన కృష్ణ

"ఆంటీ మీరు మరీ అంత ఎగ్జయిట్ కావడం మంచిది కాదు" అంటూ హెచ్చరించడం చూసి

"కృష్ణా! యింక నన్ను ఏ బాధలూ కలిచివేయలేవయ్యా! నా ఇందు నా ప్రాణం నాకు లభించింది. ఈ ఆనందపారవశ్యంలో మయూర నాట్యం చేస్తోంది మనసు. నా కలలు ఫలించి మీ యిద్దరి వివాహం నా చేతులమీదుగా జరిపించిన రోజు ఆ రోజే నాకు దివ్యదీపావళి" అని ఆవేశంగా అంటున్న ప్రియాదేవి గుండెల్లో తల దాచుకుంటూ

"అమ్మా! నాకంతటి అదృష్టం లేదమ్మా! కృష్ణ సన్నిధిలో జీవితాన్ని నందనం చేసుకోవాలనుకున్న నా ఆశలకు చరమగీతం పాడుకోక తప్పదమ్మా" అని తన కన్నీళ్ళతో ప్రియాదేవి గుండెల్ని అభిషేకిస్తున్న ఇందు చుబుకాన్ని పైకి లేపి కన్నీరు కొనగోట చిమ్ముతూ

"పిచ్చి పిల్లా! ఈ అల్లరి కృష్ణుడే....నీ మనోహర్. ఆనాడు కాశ్మీర్‌లో నువ్వు ఆర్డర్ ఇవ్వకుండానే నీకు సప్పర్ తీసుకొచ్చిన బేరర్ అనుక్షణం నిన్ను తన కనుసన్నలలో వుంచుకుంటూ తన ప్రాణాన్ని కాపాడుకోవడంకోసం సాంఘిక నియమాల్ని ఉల్లంఘించి ముందుగా శోభనం ఆ తర్వాత పెళ్ళి....అని నిరూపించబోతున్న నీ నిజజీవితపు హీరో కృష్ణ...." అంటున్న ప్రియాదేవి మాటలు విన్న

ఇందు కళ్ళు ఆనంద భాష్పాలు రాలుస్తుండగా తన మనోహర కృష్ణను మనసుతీరా చూసుకుంది. వసుధ సైగ అందుకున్న ప్రియాదేవి

"మేం ప్రెసిడెంట్ హోటల్‌కు వెళ్ళిపోతాం కృష్ణా. నెమ్మదిగా ఇందుని సామానుల్ని తీసుకొని నువ్వు వచ్చేయి" అంటూ బయటకి నడిచింది నవ్వుతూ.

ప్రియాదేవిని అనుసరించిన వసుధ బయటికి వెళ్ళి తలుపులు దగ్గరకులాగుతూ ఇందువైపు చూసి కన్ను గీటింది కొంటెగా నవ్వుతూ.

ఆ తర్వాత కృష్ణే చేతులు చాచాడో ఇందు తనే అతనికి దగ్గరగా వచ్చిందో చెప్పడం కష్టం ఒకరి కౌగిలిలో ఒకరు ఒదిగిపోయారు.

"ప్రియా?"

"ఊ"

"నన్ను క్షమించేశావా?"

"ఊహూ"

"మరి?"

"నువ్వే మనోహర్‌వని చెప్పకుండా నన్నెంత బాధపెటావు? నిన్నెలా క్షమించను? నా కృష్ణకు ద్రోహం చేశానని నేను కుమిలి కుమిలి ఏడుస్తున్నా నీ రాతిగుండె కరగలేదు కదూ"

"ఏంచేయను? నేను ఇండియానుంచి బయలుదేరి వచ్చేటప్పుడు ఆంటీచేతిలో చేయివేసి ప్రమాణం చేశాను ఎట్టిపరిస్థితిల్లోనూ నేను కృష్ణనని రివీల్‌చేయనని. ఆమాటకు కట్టుబడి మౌనం వహించాల్సి వచ్చింది"

"కృష్ణా!" కృష్ణ గుండెలపై తలపెట్టుకొన్న ఇందు పిలిచింది తీయగా

"ఏమిటి ప్రియా చెప్పు?"

"ఊ....ఏంలేదు...." ముసి ముసిగా నవ్వింది.

"చెప్పవోయ్ విషయం ఏమిటో త్వరగా. మళ్ళీ శోభనం జరిగిపోతుందనుకుంటారు ఆంటీ ఆలశ్యమైతే. మాకు నిద్రలూ ఇక్కడే కానిద్దామంటే నాకేం అభ్యంతరం లేదు ఎలాగూ మూడురోజులు షూటింగ్ పుండనే వుంది." అని నవ్వుతూ ఇందు పెదాలను అందుకున్న కృష్ణ కౌగిలిలో పరవశించిపోతూ కళ్ళు మూసుకున్న ఇందు.

చిన్నగా గొణిగింది "కృష్ణా నువ్వింత అల్లరివాడవని తెలీదు సుమా! మనోహర్‌గా మారి మమత కురిపించి మనసును దొంగిలించావు నీకేం శిక్ష వేయను?

"కలకాలం నీకౌగిట ముడివేసుకో, నీకౌగిలిలో బందీనిచేయి ఎటూ వెళ్ళనివ్వకు."

"అలాగే ఇంక నిన్ను ఎటూ వెళ్ళనివ్వను" అంటూ తనని లతలా పెనవేసుకుపోయిన ఇందుప్రియను గాఢంగా హృదయానికి హత్తు

[CONTD. P.21]

# ఫేట్

చకచకా నడిచి వచ్చే రమణి ఆ మూల మలుపు తిరగ్గానే అప్రయత్నంగా నెమ్మదయిపోతున్నది. అప్పుడే ఆమె గుండె వేగం హెచ్చి ఆ చప్పుళ్ళు ఆమె చెవులకు స్పష్టంగా వినవస్తున్నాయి. అలా పదిరోజుల్నుండి జరిగిపోతూనే వుంది. దానికి కారణం ఆ అబ్బాయే. మూల మలుపు తిరగ్గానే ఫర్లాంగు దూరాన వున్న డాబా, ఆ డాబా పారపెట్ గోడపై చేతులు ఆనించి, ఆ చేతులపై చుబుకాన్ని ఆనించి చిలిపి చూపులతో పలకరించే ఆ అబ్బాయే దానికి కారణం.

ఆ చూపులు పది రోజుల్నుండి రమణిని కవ్విస్తూ వెంటాడుతున్నాయి. ఫాల భాగంపై అస్తవ్యస్తంగా పడి వుండే ముంగురులతో అతడి మోము, చిలిపి తనాన్ని విరజిమ్మే అతని చూపులు అదో గ్రేస్ నిచ్చేవిగా కన్పించేవి. అందుకే ఎంతో వడివడిగా ఇంటి నుంచి టైప్ ఇన్‌స్టిట్యూట్‌కి నడిచి వచ్చే రమణి ఆ డాబా వున్న మూల మలుపు తిరగ్గానే ఆటోమాటిక్‌గా స్లో అయిపోతుంది. అతడి కళ్ళలో సూదంటు తనం రమణి గుండెల్లో సీతాకోక చిలకలను ఎగిరేలా చేస్తున్నాయి. మ్యాన్లీగా, ఉల్లాసంగా అనిపించేది అతడి చిరునవ్వు. ఆ చిరునవ్వులో వశీకరణ మంత్రం దాగి వుంది అన్పించేది. అందుకే రమణి ప్రతిగా చిరునవ్వు బదులివ్వడం ప్రారంభించింది.

ఇప్పుడే రమణి దిన చర్యలో ఎక్కువ శాతం ఆ అబ్బాయి తాలూకు ఆలోచనలే చోటు చేసుకుంటున్నాయి. అతడు కన్పించని రోజున రమణి మనసు మూగగా రోదించేది. రోజూ ఆ మూలమలుపు తిరగ్గానే... రమణి కళ్ళకు అతడి కళ్ళకు నడుమ చూపుల వారధి నిర్మించబడేది. ఆ వారధి పైన నడిచి వెళ్ళే సందేశం గుండె తలుపులను తట్టి కలవరాన్ని కలిగించేది.

రామ రామ రమణి డీప్‌గా ఇన్‌వాల్వ్ అయిపోయింది అతడి ఆలోచనల్లో. అతడిలో ఏ మార్పూ లేదు... అదే చిలిపి చిరునవ్వు, చురుక్కుమని గుచ్చే కళ్ళు... అందమైన మోము. తను అన్ని రోజులుగా ఎదురుగుండా నడిచి వెడుతున్నా... దిగి వచ్చి పలకరించడేం... ధైర్యం చాలడం లేదేమో... తనే తెల్సుకోవాలి.... కాదు... కాదు... తన ప్రేమను దోసిట పట్టి అతడి నీరాజనం ఇవ్వాలి కాని... ఎలా... ఎలా సాధ్యం అది, ఆలోచిస్తూ నడుస్తున్న రమణి ఆ మూల మలుపు తిరిగింది. ఎందుకో ఆమె చూపుల్లో ఆత్రం, ఆందోళన చోటు చేసుకున్నాయి. డాబాపై దర్శనమిచ్చే అతడు లేడక్కడ. అన్యమనస్కంగా నడిచి వస్తున్న రమణి ఆ డాబా ఇంటి దగ్గర కన్పించిన దృశ్యం చూసి స్థాణువై పోయింది. ఆమె కాళ్ళ క్రింద భూమి కంపించినట్లయ్యింది. ఆమె నమ్మలేదు... ఆ నిజాన్ని.

ఆ డాబా ముందు నిలుచున్న రిక్షాలో ఆ అబ్బాయిని ఇద్దరు మనుష్యులు చేతులు వేసి కూర్చుండబెడుతున్నారు. ఆ అబ్బాయిని మోసుకొస్తున్నప్పుడు నిర్జీవమైన కాడల్లా వ్రేలాడుతున్న ''పోలియో ఎఫెక్టెడ్'' కాళ్ళు. గుండెల్ని పిండేసేలా... చిత్రమైన బాధ రమణిలో. అప్పుడప్పుడే ఎదలో నిర్మించుకున్న పొదరిల్లు... చెదిరిపోతున్న భావన... ఆమె తట్టుకోలేకపోతున్నది. గుండెలోంచి తన్నుకొస్తున్న దుఃఖానికి కళ్ళు ఆసరానిచ్చాయి. వడివడిగా వచ్చిన కన్నీళ్ళు ఆమె బుగ్గల్ని తడుముతుండగా పరిసరాలను మరిచి భారంగా కదిలి వెళ్ళింది.

—బిందు ప్రతాప్ రెడ్డి

ఇందుప్రియ సీరియల్ [From P. 20] 

కొని రెండుచేతులతో పైకిలేపి మంచంమీద పడవేశాడు కృష్ణ.

కిల కిలా నవ్వుతూ గిగ్గునలేచి కూర్చుంటూ

"అమ్మా! చాలా ఆశవుందే!.... మళ్ళీ ఏంజరిగినా అమ్మ ఆశీస్సులు అందుకున్న తర్వాతే అంటున్న ప్రియ ముఖాన్ని రెండుచేతుల మధ్య వుంచుకొని. "అలాగే ప్రియా అడ్వాన్స్‌గా నాకివ్వవా? రెండు...." అంటూ ముందుకు వంగిన కృష్ణ ముఖాన్ని ముద్దులతో ముంచెత్తింది ఇందుప్రియ.


రెండు హృదయాలు ఆనందలాస్యం చేశాయి. ప్రకృతి పరవశించింది. ఆ జంట సమాగమం చూసి కొమ్మలో కోయిల తీయని రాగమాలాపించింది సన్నాయిలా.... (అయిపోయింది)


ఇందుప్రియ
జ్యోతి పాఠకులందరిని
ఉల్లాసఉద్వేగాల లోకి
పరవశులను చేసిందని
అనుకొంటున్నాము.
త్వరలో, మరో సీరియల్
ప్రచురించాలని అను
కొంటున్నాము. వివ
రాలకొరకు రాబోయే
సంచికలను చూడండి
Ed. T. J.



ఒక దొంగ:
''గురూ త్వరగా కానివ్వు. ఎవరైనా రావచ్చు...''
రెండవ దొంగ:
''భయం లేదు - బయట ఓ పోలీసాయనని కాపలా పెట్టాను''
-వై. విజయ, విజయవాడ

''ఏమండీ- నకిలీ నగలు పెట్టి అమ్మాయిని అత్తవారింటికి పంపించాం. నాకు భయంగా వుంది''
''కంగారు పడకు- మనవాళ్ళు ఊరవతల దారి కాచారు'' -వై. విజయ, విజయవాడ






చిన కళ్ళల్లోనే కరుణరసం చూపిస్తారు.

నేను అనుకున్న టైమ్కి అయ్యింది.

తలుపు కొడ్తున్న శబ్దం విన్పడింది. ''కమిన్'' గట్టిగా అరిచాను. తలుపు తెరచుకుంది. ఎదురుగా తమ్ముడు.

శ్రీమతి కళ్ళల్లో మెరుపు. ఆనందం- ఆశ్చర్యం.

తమ్ముడొచ్చి- వదిన పాదాలకువంగి నమస్కారం చేశాడు.

''అవును- ఇద్దరం కలిసే వచ్చాం. 'మీ వదినకు నీ మీద కోపం వచ్చిందిరా' అన్నాను మొన్న వాడింటికి వెళ్ళినప్పుడు. 'పద అన్నయ్యా నేను కూడా వస్తున్నాను హైదరాబాదుకి' అంటూ నాతో వచ్చేశాడు. నీ మూడ్ ఎలా వుంటుందో తెలుసుకున్నాక వాడొస్తే బాగుంటుందని ఇద్దరం ఆటో దిగాక,. వాడ్ని ఓ పది నిముషాలు బైట నిలచి వుండమన్నాను'' అసలు విషయం చెప్పేశాను.

శ్రీమతికి నా మీద- తమ్ముడి మీద వచ్చిన కోపం తుర్రుపిట్టలా ఎగిరిపోయింది.

''నన్ను క్షమించండి'' అంటూ తప్పు చేసిన దానిలా తల దించుకుంది.

''నో క్షమించడాలూ- గిమించడాలూ మై డియర్. మనమంతా ఒక్కటే- తాత్కాలికంగా వచ్చి పోయే కోపతాపాలే మన మధ్య గల మమతానురాగాలకు పరీక్షలు. ప్రేమ నుంచీ కోపం పుడుతుంది. ఆ కోపం వల్లే ప్రేమ పెరుగుతుంది. మన మనసులు మంచివైతే మనకంతా మంచే జరుగుతుంది. ఈ సంతోష సమయంలో నాదొక సజెషన్. తమ్ముడెలాగో వచ్చాడు కనుక మరదల్ని కూడా ఈ రోజే బయల్దేరి రమ్మని ఫోన్ చేసి చెప్పాను. నల్గురం నాల్గు రోజులు సరదాగా గడిపేద్దాం'' అన్నాను.

''మీ మాటెప్పుడైనా నేను కాదన్నానా?'' అంటూ సిగ్గుపడింది శ్రీమతి.

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

R.K VIDEO DUB
PAL • NTSC • SECAM

# DIGITAL SYSTEM


PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI

## R.K. VIDEO DUB, INC.

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**

## GET $5 OFF

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY

---

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

---

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
****************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE.<br>NEW BRUNSIWCK<br>NJ 08901 | 85 BRUNSWICK WOOD DR.<br>EAST BRUNSWICK<br>NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

---

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# తండ్రీ... నిన్నుదలంచి,,,,



— జి.ఎన్.వి. సత్యనారాయణ

టికెట్ తీసుకుని ప్లాట్‌ఫాం మీదికి అడుగుపెట్టింది శ్రావ్యగీత. ఉబ్బిన ఆమె కళ్ళల్లోంచి కన్నీరింకా ఉబుకుతోంది. కొంగుతో తుడుచుకుంటూ సూట్‌కేస్ పక్కన పెట్టి సిమెంట్ బెంచీ మీద కూలబడింది. గుండెలోని బాధ కంటిని తడుపుతుంటే అసలెందుకిలా జరిగిందని మది ఆక్రోశిస్తోంది.

తనంటే అంత అభిమానం చూపించే భర్త ఈ చిన్న విషయం మీద ఇంత కాఠిన్యత చూపి స్తాడనుకోలేదు.

తను చేసింది తప్పే. సరైన అవగాహన లేకుండా చేసింది. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని తండ్రి వద్దకు వెళుతుంది?

మూన్నెళ్ళ కాపురం?

తన తండ్రి స్థితి!

ఇద్దరక్కల పెళ్ళిళ్ళు అయ్యేసరికి తండ్రి గుమాస్తా ఉద్యోగం "దగ్గిరపడింది". ఆపై ఎదిగిన తను... తన వెనక ఆలస్యంగా ఓ తమ్ముడు... రోగిష్టి అమ్మ... ఇదీ ఇంటి స్థితి.

నాన్న రిటైరయ్యాక పరిస్థితి మరీ దారుణ మయ్యింది. అమ్మ మందులకోసం నాన్న పడుతోన్న యాతన. మధ్య మధ్యలో అల్లుళ్ళ 'ఆగడాలు'... కూతుళ్ళ కడుపు'పంట'ల భారాలు...

పీట మీద కూర్చోడానికి ప్రతి పూటా తడుముకో వాల్సిన స్థితి.

సరైన పుస్తకాలు... బట్టల్లేని తమ్ముణ్ని చూస్తుంటే గుండెల్లో బాధ.

ఎటు చూసినా దారిద్ర్యం... అప్పులు.

ఆ పరిస్థితుల్లో కూడా తన పెళ్ళికి ప్రయత్నాలు చేస్తోన్న నాన్నను చూస్తుంటే తన పుట్టుకనే తిట్టుకో వలసిన స్థితి. అసహ్యించుకోవల్సిన పరిస్థితి!

నాన్న అదృష్టమో... ఏ దేవుడు కరుణించాడోగానీ తన్ను చూసి ఇష్టపడి ఏదో నామమాత్రం కట్నానికే పెళ్ళి చేసుకున్నాడు మోహన్. ఆ ఇంటిని వదలి వెళుతుంటే కన్నీరు వరదే అయింది.

కాపురం... కొత్త కాపురం. అప్పటి వరకూ బతికిన బతుకు మారిపోయింది. మోహన్‌కు వచ్చే జీతంతో ఇద్దరూ హాయిగా గడిపారు. తనంటే మోహన్‌కు ఎంతో ఇష్టం. నెల కాగానే జీతం తెచ్చి చేతుల్లో పోసేవాడు. ఏ బాదరబందీ లేదు... దేనికీ లోటు లేదు.

బతుకులోని తీయదనం అనుభవంలోకొస్తుంటే ఈ ఆనంద మాధుర్యాల మధ్య అమ్మానాన్న... తమ్ముడి ముఖాలు గుర్తొచ్చి గుండెలో దాగిన బాధను కెలికినట్ట య్యేది.

ఈ మధ్య మరీ అనుక్షణం అమ్మానాన్నల గురించిన ఆలోచనే మనస్సును పీకుతోంది. తనే కొడుకై నాన్నకు సహాయంగా వుంటే ఎంత బాగుండేది అనిపిస్తుంది.

తన దగ్గర మిగిలిన డబ్బులు ఓ నాలుగు వందల వరకూ వున్నాయి. ఈ మూన్నెల్లలో ఇంత వరకూ మోహన్ ఏనాడూ తనను లెక్కలడగలేదు. ఈ డబ్బు నాన్నకు పంపిస్తే? ఏదో కొద్దిగా సహాయంగా వుంటుంది కదా...!

ఈ సంగతి మోహన్‌కు చెప్పాలా వద్దా అని ఆలోచిస్తూ... చివరకు చెప్పకుండా పంపింది తను.

అదే తను చేసిన తప్పు.

ఆ తప్పు ఇప్పుడిలా పుట్టింటి సయనానికి దారి తీస్తుందని కలలో కూడా అనుకోలేదు తను.

వారం రోజులు గడచిపోయాయి.

ఉదయం వంటింట్లో వున్న తనను ఒక్కసారిగా మోహన్ పిలిచాడు. మోహన్ చేతిలో మనీ ఆర్డరు

న్యూజెర్సీ కథల పోటీలో
సాధారణ ప్రచురణకు ఎంపిక చేసినది

కట్టిన రశీదు. తను ఎక్కడో పొరపాటున పెట్టేసింది. అదిప్పుడు... దొరికింది.

ఎంత సమాధానపరచినా మోహన్ ఊరుకోలేదు. ఇన్నినాళ్ళ ప్రేమ ఏమయిపోయిందో విచిత్రమయి పోయింది. తన తప్పుని ఒప్పుకుంది. క్షమించమని ప్రాధేయపడింది.

ఊహూ... వింటేగా...!

ఒక మాటే పట్టుక్కూర్చున్నారు.

"ఆ డబ్బు దొంగతనంగా పుట్టింటికి పంపావు. నాకు తెలియకుండా... ముందు ముందు ఇంకా ఎన్ని పంపిస్తావో... సాయంత్రం ట్రైనుంది. వెళ్ళి మీ నాన్నను రమ్మను..."

ఎంత నిర్దయులైపోయారు. అంతా ఓ కలలాగ వుంది. ఇన్నినాళ్ళ కాపురం ఏమయిపోయింది? మగ వాళ్ళు ఎంతలో మారిపోతారు!

"సాయంత్రం నేనింటికొచ్చేసరికి నువ్వుండ కూడదు. ఈ ఇంట్లో ఏ వస్తువు పోయినా..." హెచ్చరిక!

భీకరంగా అరచిన ట్రైన్ కూతతో ఈ లోకంలో కొచ్చింది శ్రావ్యగీత. వేదనా భారంతో ట్రైయినెక్కి కిటికీ ప్రక్కగా కూర్చుంది.

మోహన్... ఎంత మారిపోయావు! ఆ చిన్న తప్పుకు ఇంతటి శిక్షా?

స్టేషన్‌లో జనం హడావుడిగా వున్నారు. ఇప్పుడు హఠాత్తుగా మోహన్ వచ్చి "రా శ్రావ్యా... జరిగిందేదో జరిగిపోయింది" అంటే...

నవ్వుకుంది. అంత అదృష్టమా!

గార్డు విజిల్ వినపడుతోంది. బరువైన రెప్పలను తుడుచుకుంటూ చూసింది...

మోహన్... వెతుక్కుంటూ వస్తున్నారు.

"ఏమండీ..." ఆనందం వెల్లువే అయింది.

"రా శ్రావ్యా దిగు... బండి కదులుతోంది..."

ఒక్కుదుటున సూట్‌కేస్ అందించి మోహన్ చేయి అందుకుంది. స్టేషన్‌లో అందరూ చూస్తున్నా ఆ చేయిని వదలాలనిపించలేదు.

బయట ఆటో ఎక్కాక "ఏమండీ... క్షమించండి" అంటోన్న శ్రావ్యగీత కేసి చూస్తూ "స్టాప్... స్టాప్" అని నవ్వుతూ ఓ లెటర్ ఆమెకిచ్చాడు.

అది శ్రావ్యగీత తండ్రి రాశాడు. మధ్యాహ్నం పోస్ట్‌లో వచ్చింది.

అల్లుడుగారికి–

ఆశీర్వదించి వ్రాయునది. అక్కడ మీరు, అమ్మాయి క్షేమమని ఆశిస్తాను. రెండు రోజుల క్రితం అమ్మాయి నాలుగు వందలు ఎమ్.ఓ. చేసింది. అది మీకు తెలియకుండా పంపుతున్నట్టు రాసింది. అది చిన్నపిల్ల. సరియైన అవగాహన లేనిది. దానిని క్షమిస్తారని ఆశిస్తూ, ఆ డబ్బు మీకు పంపిస్తున్నాను..."

"మీ తమ్ముణ్ణే కొన్నాళ్ళు మన దగ్గర వుంచుకుని చదివిద్దాం!"

మోహన్ మాటలకు "నిజం?" అంటూ చూసింది.

"నిజమే" అంటున్న మోహన్‌ని అల్లుకుపోతుంటే ఆమె మనసు శ్రావ్యగీతమే అయింది.

# భావగీతంలోని భౌతికస్పర్శ

ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యం
ఆంధ్రశాఖాధ్యక్షులు
హైదరాబాదు విశ్వవిద్యాలయం

రుబాయీ తెలుగులో కవితాభివ్యక్తికి కలిగిన ఒక నవ్య రూపం. ఇది ఉరుదూ పారశీక సాహిత్యాల పరిచయంతో పరిమళించిన వాక్యలయ విన్యాసం. నాలుగు చరణాలుండటం దాని నిలకడను తెలుపుతున్నది. అందులో మొదటిరెండు చరణాలూ రుబాయీ పూర్వార్ధం. చివరి రెండు చరణాలూ ఉత్తరార్ధం. పూర్వార్ధం అంత్యప్రాసలతో ఆకృతిసామ్యాన్ని భజిస్తుంది. ఉత్తరార్ధం ఆకృతిభేదాన్ని వరిస్తుంది. మూడోచరణం అంత్యప్రాసతో అలరారకుండా తన సొంత వైఖరిని ప్రకటిస్తుంది. నాలుగో చరణం మొదటి రెండు చరణాల వైఖరిని వెలారుస్తుంది. నాలుగు చరణాలకూ మాత్రలు సమానం. కానీ, నిర్మాణంలో మూడో చరణం మిగిలిన మూడు చరణాలకంటె విలక్షణంగా ఉంటుంది. రుబాయీ ఆకృతి ఒక విధమైన అభివ్యక్తికి ఆలంబనంగా ఉంటుందని దాని నిర్మాణం వ్యక్తం చేస్తున్నది. పూర్వార్ధం సజాతీయాలైన అంశాలనుగానీ, బింబ ప్రతిబింబాలైన భావాలనుగానీ, తుల్యయోగ్యత గల విశేషాలనుగానీ, సమాంతర దృష్టాంత దర్శనాలను గానీ, చివరకు సమవిభక్త మాత్రాగణగతి గల చరణాలనుగానీ ప్రయోగించటానికి అనువుగా ఉంటుంది. నాల్గవ చరణం రుబాయీలో కొసమెరుపులా మెరవాలి; చప్పట్లు కొట్టించాలి; శ్రోతలచేత ఆవేశంతో మరల మరల అనిపించాలి. అసలు రుబాయీ ప్రాణమంతా చివరి చరణమే. అదే చివరకు మిగిలేది. ఆ మిగిలేందుకు పూర్వరంగంలా మిగిలే మూడు మెట్లే మొదటి మూడు చరణాలు. చివరి చరణంలోని నిర్మాణసౌందర్యం మొదటి చరణంతోనే పరిచయమౌతుంది; రెండవ చరణంలో కూడా అది పునరుక్తమౌతుంది. అయితే విశేషమేమంటే ఈ రెండు చరణాల్లో నాల్గవ చరణ భావాన్ని కవి పరిచయం చేయడు. కాని, ఆచరణాన్ని అద్భుతంగా ఆస్వాదించటానికి కావలసిన ఉన్ముఖీకరణాన్ని పఠితలో ఆయత్తం చేస్తాడు. ఒక్కొక్కసారి కవి మొదటి రెండు చరణాలనూ రెండుసార్లు చదువుతాడు. శ్రోత ఆ చరణాల తూగులో ఊగిసలాడుతూ, నాల్గవ చరణం కోసం ఉబలాట పడుతూ కవితో కలిసి ఈ రెండు చరణాలనూ ఆలపిస్తూ ఉంటాడు. మూడవ చరణం - ఉన్ముఖీకరణమైన తరువాత శ్రోత నాల్గవ చరణ భావం కోసం చెందే ఉత్కంఠను ఉన్మీలితం చేస్తుంది. చివరి చరణంలోని అద్భుతాన్ని ఆవిష్కరించటానికి అమర్చిన వేదికగా గోచరిస్తుంది మూడో చరణం. నాల్గవ చరణం రుబాయీ సర్వస్వం. సద్యఃపరనిర్వృతి కలిగించే శక్తిమంతమైన సూక్తి. శ్రోత హృదయంపై ఆ చరణం మెరుపులా దాడి చెయ్యాలి; లావాలా పొంగిపోవాలి; జ్వాలలా వెలిగిపోవాలి; రాగంలా మూర్ఛనలు పోవాలి; అంతర్నాదంగా అమరమై నిలవాలి. నాల్గో చరణం కోసమే రుబాయీ మూడు చరణాల జీవితం జీవిస్తుంది. మూడు పాయలుగా చీలి నది సముద్రంలో సంగమిస్తున్నట్లుంది రుబాయీ నిర్మాణం.

ముక్తకంగా మురిపించే రుబాయీ చాటుకవితాస్వభావాన్ని సహజంగా సంతరించుకొన్నది. చాటు పద్యాల్లో ఆటవెలది, తేటగీతి, కందం వెలార్చే అభివ్యక్తి సౌందర్యం తెలుగువారికి సుపరిచితమే. వీటిల్లో తేటగీతి సమపాద చతుష్టయం కలిగింది. ఆటవెలది, కందం-పాదం విడిచి పాదం సమంగా ఉండేవి. అంటే నాలుగు చరణాలూ ఒకే విధమైన ప్రమాణంలో ఉండటంలో రుబాయీ తేట గీతితో కొంత సామ్యాన్ని పొందవచ్చు. అయినా, సమమాత్రాగణాలతో చరణ చతుష్టయంగల గేయానికే రుబాయీ దగ్గరగా ఉంటుంది. ఒక విధంగా రుబాయీ మాత్రాగణ బద్ధమైన చాటుకవిత్వంలా స్ఫురిస్తుంది. అంత్య ప్రాసలు కూడా గేయలక్షణమే. అనుభవాన్ని ఝుడితిస్ఫూర్తితో ఆవిష్కరిస్తూ సద్యఃపర నిర్వృతిని కలిగించే చమత్కారాన్ని ఛందోమయంగా చిత్రించటం చాటు కవిత్వ స్వభావం. దానిని సంవదించుకొంటూ కొసమెరుపు ప్రతిభతో ఉత్కంఠను ఉన్మీలించే ఉక్తివైభవాన్ని వెలార్చే ప్రక్రియ రుబాయీ. తెలుగుతోటలో పూచిన పారశీకపు గులాబీ. గజల్‌కు తోబుట్టువుగా తెలుగుతోటలో విహరిస్తున్న గడుసరి రుబాయీ.

## రుబాయిలు:

శ్రీ తిరుమల జగన్నాథాచార్యులు

పొదిగాను హిమగిరులను నా హృదిలో
అదిమాను జలనిధులను నా హృదిలో
నదులన్నీ నా నరాల పారుతుండగా
నిలిపాను విశ్వాన్నే నా గదిలో.

హేమరాశులెన్నున్నా ఏం లాభం?
అధికారం ఎంతున్నా ఏం లాభం?
ధర్మం తప్పిన రావణుడేమయ్యాడు?
దివ్యవరాలెన్నున్నా ఏం లాభం?

*

ఆకాశం ఎంతెత్తో కొలిచాను
పాతాళం లోతెంతో కొలిచాను
దేశంకోసం ప్రాణాలిచ్చిన త్యాగి
ఎత్తు లోతులను తెలియక నిలిచాను.

మనిషికున్న సత్యమెంత గొప్పదో !
మహిళకున్న సహనమెంత గొప్పదో !
రామాయణ రత్నదర్పణంలో చూడు
సంపదకంటే శీలం ఎంత గొప్పదో !

*

వికసించిన పువ్వులే తరులకు అందం
విమలమైన జలాలే నదులకు అందం
సుమతరులూ సుజలాలూ ఎన్నున్నా
చదువులున్న పిల్లలే జాతికి అందం.

భయపడను తూటాలకు తుఫానులకు
భయపడను శత్రువులకు శతఘ్నులకు
యముడైనా ప్రళయరుద్రుడైనా భయపడను
భయపడేది కొందరికే నరులలోని పసులకు.

*

కుందనాన్ని నిప్పుల్లో కరిగించాడు
చందనాన్ని రాతిపైన అరిగించాడు
ఈ రెంటిని వాడుకునే మానవుడే
గోరంతయినా మారక మరణించాడు.

చదువులన్నీ పండితులకే వదిలేశాను
మానాన్నీ గంగలోన కలిపేశాను
వదిలేశా దేశ సేవ గాంధీజీకే
అందుకనే నాయకుడిగ వచ్చేశాను.

*

ఆ ఇల్లూ నాదంటే తెగతిడతారు
ఈ ఇల్లూ నాదంటే తెగకొడతారు
ఇల్లూ మిల్లూ ఉన్న భారతదేశం
నాదంటే ఈ ప్రజలే జైకొడతారు.

జడధిలోన బడబాగ్నులు దాగున్నాయి
పూల ఎదల్లో జ్వాలలు దాగున్నాయి
నోట్లు చూపి ప్రజల ఓట్లు కొనలేవు
గుండెల్లో పౌరుషాలు దాగున్నాయి.

*

ధర్మాధర్మాల మధ్య ద్రౌపది రగిలె
పాండవ కౌరవుల దెబ్బ పడతికి తగిలె
విద్యార్థుల ఉద్యోగుల ఉద్యమాలలో
మధ్య బస్సులకు రాళ్ళూ మంటలు మిగిలె.

ఏమిచ్చిం దీదేశం అని అడుగకు
ప్రశ్నించే హక్కిచ్చిందనీ మరువకు
పువ్వులా నిను పెంచిన ఈ తల్లికి
ఈ భూమికి ఏమిచ్చావ్ చివరకు?

*

సామాన్యులు, చంపితే చస్తారు
మహాత్ములు, చంపితే లేస్తారు
జాతిని సేవించిన జ్యోతుల నార్పేస్తే
జనుల ఎదలనుంచి పుట్టుకొస్తారు.

సూర్యునిలో వేడిపోతే అతడు చీకటి
చంద్రునిలో వెలుగుపోతే అతడు చీకటి
నదులన్నీ ఇంకిపోతే ఏముంటుంది?
ప్రేమలేనినాడు మనిషి బ్రతుకు చీకటి.



# బలగం

డాక్టర్ పి.వి. రమణ

ఉషోదయ మునులేత కిరణాలు ఆ భవనంపై తారట్లాడుతున్నాయి. తమ ఉనికిని తెలియజెప్పాలన్న తాపత్రయంలో ఉన్నాయవి. భవనంపై అంతస్తు గది కిటికీ తెరిచింది సుజాత. ఎదురింటిలోని దృశ్యం ఆమెకు అబ్బురమనిపించింది. ఆత్మీయతాబంధాలతో పెనవేసుకుపోతూ, పరస్పరం మంచిచెడ్డలను పరామర్శించుకొంటున్న ఆ సన్నివేశం ఆమెకెంతో ముచ్చటగా ఉంది. ఎదురిల్లంతా అతిథులతో కళకళలాడిపోతూ ఉంది. "సావిత్రమ్మ ఎంతఅదృష్టవంతురాలో; ఎంతగా పెట్టి పుట్టిందో" అనుకొంటూ నిలబడిపోయింది సుజాత. కూతుళ్ళతోపాటు ఇద్దరు అల్లుళ్ళు వచ్చినట్లున్నారు. కొడుకు, కోడలుగూడా ఆ సందడిలో వచ్చి చేరారు. కుశల ప్రశ్నలు... బాగోగుల ప్రశ్నలతో నిండిన అనుబంధాలు... కళ్ళల్లో సంతృప్తి తాలూకు మెరుపులు... పిల్లల కేరింతలు... ఏ పండుగవొచ్చినా, పబ్బంవచ్చినా, నాలుగు దిశలనుండీ అందరూ బిలబిలమంటూ వచ్చి చేరతారు. సంతోషాలు పంచుకొంటూ సంబరంగా గడుపుతారు. కలిసి మెలిసి జీవనం... కలబోసే పంచుకొనే సుఖదుఃఖాలు... ఇది ఆ ఇంటి అదృష్టంగాక మరేమిటి? ప్రయాణమంతా, గంటల్లోనేగాబట్టి రాకపోకలకు ఏ ఇబ్బందీ ఉండదు. ఆప్యాయతలు, అనుబంధాలు ముడివేసుకొని ఉన్నప్పుడు ఏ దూర భారాలు లెక్కలోనికి రావు. ఆలోచిస్తున్న సుజాత అంతరంగంలో ఏ మూలనుండో తన్నుకొస్తున్న వేదన. భర్తల తలంట్లకు నూనె గిన్నెలతో సిద్ధమయ్యారు. సావిత్రమ్మ కూతుళ్ళు... వద్దని మొరాయిస్తున్న భర్తల్ని బ్రతిమాలుతున్న భంగిమలో నిలబడి ఒత్తిడి చేస్తున్న కూతుళ్ళు... తలంటు సంగతి పసిగట్టి అటూ ఇటూ పారిపోతున్న పిల్లల్ని అదమాయిస్తూ వెంట పడుతున్న సావిత్రమ్మ... అంతా పండగ హడావిడే... అవును; ఈ రోజు ఉగాదిగదూ; సుజాత మనసు వ్యాకులమైంది. చేసుకొన్న వాళ్ళకు చేసుకొన్నంత అంటారు ఇందుకేనేమో; చేతిదాకా వచ్చింది నోటిదాకా రాదంటారు తనలాటివాళ్ళను చూసేనేమో; అందరూ ఉన్నా, అన్ని హంగులూ ఉన్నా, ఎడారి బ్రతుకులాటి ఒంటరితనం తప్పదు తనలాంటి వారికి. కలోగంజో కల్సి తినేప్పుడు ఉండే సంతృప్తి చెట్టుకొకరు పుట్టకొకరుగా ఉండి పంచభక్ష్య పరవాన్నాలతో తిన్నా లభిస్తుందా? సావిత్రమ్మ జాతకురాలు. ఎంత అణిచి ఉంచినా సుజాతలో ఆలోచనలుతన్నుకొస్తూనే ఉన్నాయి. ఆమె మనసును మరింత వ్యధామయం చేస్తూనే ఉన్నాయి. తలంటుకొంటున్న ఆ ఇంటి అల్లుళ్ళు, కూతుళ్ళూ తమ భవనంవేపే చూస్తున్నట్లుగా అన్పించి వెనుదిరిగింది సుజాత. ఆమె అంతరంగంలో చెప్పలేని అలజడి. నిస్త్రాణగా సోఫాలో చేరగిలబడిన సుజాత మనసు గతాన్ని నెమరు వేసుకొంది.

ఇరవై సంవత్సరాల క్రితం... ఈ ఇంటికి తన జీవితాన్ని ముడివేసేటప్పుడు "ఆడపడుచుల పోరు... మేనత్త మేనమామల గదమాయింపులు... బావ, మరదుళ్ళ సతాయింపులు ఏవీలేని సంబంధం... బావలు ఉన్నా ఎక్కడో దూరదేశాల్లో ఉన్నారు... అత్తగారు సగం రోజులు తీర్థయాత్రల్లోనే గడుపుతుంది... ఇదంతా నీవు చేసుకొన్న అదృష్టమే సుజాతా... ఆ ఇంట్లో నీవే మహరాణివి... నీ మాటకు ఎదురుండదు" అమ్మ ఎంత సంబరంగా చెప్పింది పిచ్చిది. నాన్న కళ్ళల్లో ఎన్ని మెరుపులు. అసలు నాన్న కాలు నిలిచిందా ఈ సంబంధం కుదిరేముందు. నాన్నది ఎంత అమాయకత్వం. తల్లిదండ్రులకు తానొక్కత్తే కూతురు ఏకైక సంతానంగా; తన భర్త ఈ ఇంటి కడగొట్టు సంతానం. మామగారు తన పెళ్ళికి నాలుగు సంవత్సరాల క్రితమే దివంగతులైనారట.

వివాహమైన తొలి రోజుల్లో తనజీవితం మధురంగానే ఉన్నట్లు అన్పించింది. ఏది కోరుకున్నా క్షణాల్లో కళ్ళ ముందు దించేవాడు భర్త రాజారావు. జమీందారీ ఫాయిలో బాగా కలిగిన కుటుంబం అత్తవారిది. పొలాలు, వ్యాపారాలు, రాబడి బాగానే ఉండేది. రాజారావు అన్నలు ముగ్గురూ డాక్టర్లు. అమెరికా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. ఉన్న ఒక్క ఆడపడుచూ, భర్తతో కెనడాలో ఉంది. పొలాల అజమాయిషీ, వ్యాపార పర్యవేక్షణా తన భర్తదే అయింది. అదుపులేని ఆదాయం, అడ్డు చెప్పేవాళ్ళులేని స్వేచ్ఛా జీవనం రాజారావుని కట్టుబాట్లు ధిక్కరించేట్లుగా మార్చాయి. వ్యసనాలు, విహారాలు ఇంటి పట్టున ఒక్క నిమిషమైనా కాలు నిలుపకుండా చేశాయి. రాజారావుకి పెండ్లైన కొత్త మోజులో ఇంటిపట్టునే ఉండి సుజాత తోడిదే లోకమన్నట్లుగా గడిపినా, రాను రాను తిరుగుళ్ళధికమై ఆ ఇళ్ళు బందిఖానా అన్నట్లుగా బాధపడిపోసాగాడు. రాజారావు. వ్యాపారమంటూ ఇల్లొదిలిపోయి కొన్ని గంటల్లోనే తిరిగివచ్చే రాజారావు, ఇప్పుడు రోజుల తరబడి ఇంటికి దూరంగానే ఉండిపోతున్నాడు. ఎక్కడకు వెళ్ళేది ఎప్పుడొచ్చేది సుజాతకైనా చెప్పేవాడుకాదు. తనకోసం గాకపోయినా, తమ చిన్నారి కూతురు 'రమ'కోసమైనా, దాని ముద్దూ ముచ్చటలకైనా ఈ మనిషికి ఇంటికి రావాలనిపించదా అన్న ఆలోచనల్లోనే గడిపి గడిపి, చివరకు ఆ ఎదురు చూపే ఒక అలవాటుగా మార్చి వేసుకొంది సుజాత. ఇప్పుడా అలవాటుగూడా ఓ విధమైన స్తబ్దతగా ముద్ద కట్టుకుపోయింది సుజాత మనసులో. దీనికితోడు తాను వద్దంటున్నా, మొత్తుకొంటున్నా లక్ష్యపెట్టకుండా రమను రెసిడెన్షియల్ కాన్వెంట్‌లో చేర్పించాడు రాజారావు. వారానికోమారు, ఆ వారమంతా అపురూపంగా భద్రపరుచుకొన్న ఆపేక్షల్నీ, వాత్సల్యాన్నీ కూతురు స్కూలుకెళ్ళి ఆమెకు ముట్టచెప్పి మురిసిపోవటం... వెనుదిరిగి రాలేక రావటం..., సుజాత మనసు ఈ ఏకాంతంలో గడ్డకట్టిపోయేది. గుండెల్లో పొంగివచ్చే క్షోభకు కళ్ళు ద్వారాలయ్యేవి. చెప్పుకొనే వ్యక్తిలేక, తోడనే దిక్కులేక ఒక యంత్రంగా మారిపోయింది సుజాత. లంకంత కొంప... కలవారి దర్పాన్ని నిర్జీవంగా వెల్లడిచేసే అలంకార వస్తువులు... బయట కాలు క్రిందబెట్టనవసరం లేకుండా ఎప్పుడూ సిద్ధంగా ఉండేవారు... రాజారావు ఏ క్షణంలో వస్తాడో తెలియని సందిగ్ధత... ఇవన్నీ ఆమె మనసును తీరని ఆవేదనతో మగ్గిపోయేట్లు చేసేవి. పెండ్లైన రెండు సంవత్సరాలకే తల్లిదండ్రులుకూడా గతించటంతో సుజాత ఒంటరితనం భయంకరంగా మారింది. నిస్త్రాణగా సోఫాలో కూలబడ్డ సుజాతను గతం గాయాలు మరింత వేదనకు గురిచేసినై.

ఎదురింట్లో పండగ ఆర్భాటం పెద్దదైంది. పిల్లల కేరింతలు... వారిస్తున్న పెద్దల మందలింపులు... అల్లుళ్ళ హాస్యాలు... కూతుళ్ళ మూతి విరుపు వెక్కిరింతలు... కొడుకు కోడలితో సావిత్రమ్మ ఆప్యాయపూరిత వర్చులు... ఆ తల్లిదండ్రుల హృదయాల్లో అలరారే అనంత సంతృప్తి... కిటికీలోనుంచి చూసిన సుజాత హృదయం భారమైంది. తన స్థితి గుర్తుకొచ్చి మరింత క్షోభపడింది. ఈ పండుగనాడుగూడా భర్త ఇంటిపట్టున ఉండకుండా బయటవెలగబెట్టే రాచకార్యాలేమిటో... తనకోసమే జీవించే మనిషి ఒకటుంటూ ఇక్కడున్నదన్న ధ్యాసే ఉండదు ఆ మనిషికి... ఛీ... దిక్కులేని బ్రతుకు... ఎడారిబ్రతుకు... ఎందుకు బ్రతకాలో తెలియని బ్రతుకు, మథనపడుతూ వెనుదిరిగింది సుజాత. ఆమెకు దుఃఖం ముంచుకొస్తూనే వుంది.

పనిమనిషి ఇల్లు తుడిచి శుభ్రం చేస్తున్నది. చివరకు ఆ పనిమనిషి పలకరింపే తనకు దిక్కన్నంత దీనస్థితిలో తను... వస్తున్న ఏడుపును అదుపు చేసుకొంది సుజాత. ఉగాది పచ్చడికి కావాల్సిన మామిడికాయలు, వేపపువ్వు అన్నీ తెప్పించుకొని పచ్చడి చేసుకొని తినాలనిపించింది ఆమెకు. బయటకెళ్ళలేనినిస్పృహ; మనసునిండా స్తబ్దత;



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender·cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

పశ్చిమ దేశాలంటే నాన్నగారికి ప్రాణం. అందుకే ఆయన నాకు పశ్చిమ అని పేరు పెట్టారు.

నాకు పదకొండేళ్ళప్పుడు నాన్నగారు పశ్చిమ జర్మనీ వెళ్ళారు. నాకు పన్నెండో ఏట అమ్మ, నేను, తమ్ముడు అక్కడికి వెళ్ళాం.

ఆ దేశం నాకు స్వర్గంలా అనిపిస్తే మేముండే పశ్చిమ బెర్లిన్ నగరం నందనవనంలా తోచింది. అక్కడే గ్రాడ్యుయేషన్ చేశాను నేను.

ఆ సంస్కృతి వేరు. ఎందరో మగ పిల్లలు నా చుట్టూ తిరుగుతూ డేటింగ్ కోసం నన్ను వేధించేవారు. కంటికి కనిపించే మనిషికున్న ప్రాధాన్యత, కన్పించని శీలానికి లేక పోవడంవల్ల అక్కడ ఆడపిల్లకు పెళ్ళి సమస్య కానే కాదు.



అమ్మకక్కడి వాతావరణం నచ్చలేదు. నన్నింటికి పంపించేయమనేది. నాన్నగారికీ మన సంప్రదాయమే ఇష్టం. అయితే ఆయన నాతో "సంప్రదాయం గొప్పదైతే ఏ వాతావరణంలోనైనా మనగలగాలి.

# వసుంధర

# కులసంస్కారం

నేనిక్కడ వుంటూ మద్యం, గోమాంసం జోలికి పోనట్లే నువ్వూ పవిత్రతకు ప్రాధాన్యత నివ్వాలి" అన్నారు. అది సందేశంలా కాక, సవాలులా తోచింది నాకు. కానీ అక్కడి వాతావరణంలోని ఉద్రిక్తతలో పవిత్రతకు నిర్వచనం మార్చాలనిపిస్తుంది.

నా విషయంలో జర్మన్‌బాయ్ ఫ్రెండ్స్ పెద్ద మనిషి తరహాగా వుండేవారు. చివరకు షేక్ హ్యాండ్ మానేసి నమస్కరించడం కూడా వాళ్ళలవాటు చేసుకున్నారు. కానీ అహమ్మద్ అనే ఇరానీ మిత్రుడు నా దగ్గర బాగా చనువు తీసుకునేవాడు. స్త్రీ పురుషుల ఏకాంతం గురించి నాతో చాలా సచ్చిగా మాట్లాడేవాడు. ఎంత తప్పించుకుందామన్నా అతడితో ఏకాంతం తప్పేది కాదు నాకు.

"స్త్రీ పురుషుల ప్రేమకు శారీరక సంబంధమే పరాకాష్ఠ. మన ప్రేమ పరాకాష్ఠకు చేరుకోవాలి" అనేవాడతడు పట్టుదలగా.

"నాకు నువ్వంటే ప్రేమలేదు" అన్నాను చాలా సార్లు.

"ఇద్దరికీ సరిపడ ప్రేమ నాకుంది. అయినా నాపై నీకు ప్రేమ లేదనుకుంటే అది నీ భ్రమ. ఒక్కసారి మనం దగ్గరవుదాం. ఆ తరువాత మంచి నీవు కోరి నాదగ్గరకు రాకపోతే అప్పుడే నీకు నాపై ప్రేమలేనట్లు!" అన్నాడతడు.

ఎలా మాట్లాడినా తన అవసరం తీరే విధంగా సంభాషణ మార్చగలడతడు. అయితే మాటల్లో తప్ప చేతల్లో అసభ్యత లేని అతణ్ణి నేనేమీ అనలేక పోయే దాన్ని.

ఇలాంటి పరిస్థితుల్లో చందన్ బెర్లిన్ వచ్చాడు. అతడిదీ విజయవాడే! అతడు నాకు బాగా తెలుసు. నాకంటే ఎనిమిదేళ్ళు పెద్ద. సినిమాల ప్రభావమో ఏమో విజయవాడలో అతణ్ణి చూసినప్పుడల్లా ప్రేమించాలనిపించేది నాకు.

చందన్ బెర్లిన్ వస్తున్నట్లు ముందుగా అతడి తండ్రి మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు. నాన్నగారతడికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేశారు. వచ్చిన రోజున మా ఇంట్లోనే వున్నాడతడు. ఆ తరువాత కూడా అప్పుడప్పుడూ మా యింట్లో భోంచేస్తుండేవాడు.

చందన్ అప్పుడింకా ఆకర్షణీయంగా వున్నాడు. అతడి సత్ప్రవర్తన, సంస్కారం నన్ను ముగ్ధురాలిని చేశాయి. పదేళ్ళప్పుడు నాలో చెలరేగిన అర్థం తెలియని ప్రేమ భావాలిప్పుడొక స్పష్ట రూపాన్ని ధరించాయి. ఇప్పుడు నా వయసు పద్దెనిమిది మరి!

నేనతణ్ణి ప్రేమిస్తున్నానని తెలుసుకుందుకు వారం రోజులు పడితే, ఆ విషయమతడికి చెప్పడానికి నెల్లాళ్ళు పట్టింది.

"మన పెళ్ళి జరగదు" అన్నాడు చందన్ నిర్మొహమాటంగా.

"ఎందుకని?"

"మన కులాలు వేరు"

"ఇంకా నువ్వు కులాన్ని నమ్ముతావా?"

"నీ కులమేమిటో నీకు తెలుసు. నా కులమేమిటో నాకు తెలుసు. ఇంకా నువ్వెందుకాశ్చర్య పోతున్నావో నాకు తెలియదు" అన్నాడతడు.

అతడు చెప్పింది నిజమే! భారతదేశం ఉన్నంత కాలం కులాలు వుంటాయి. కులాల ప్రాతిపదికగా రాజకీయ పక్షాలు, కులాల పేరుతో సంఘాలు, సభలు, సమావేశాలు ఏర్పడడం అవమానకరంగా భావించనంతకాలం మన దేశంలో కులం బ్రతుకుతుంది.

"నాకోసం కులాన్ని మర్చిపోలేవూ?"

"అయాంసారీ!" అన్నాడతడు.

"ఒక్క సారీతో నా ప్రేమను కొట్టి పారేశావు" అన్నాను.

"నీది ప్రేమ కాదు. ఆవేశం..."

నేను నవ్వి "నువ్వు నా ప్రేమను కాదంటే

అవమానావేశంతో కోపంరావాలి. కానీ నా ప్రేమ ఆవేశాన్ని చంపేసింది" అన్నాను.

"నీలో రెండు రకాల ఆవేశాలుంటే ఒక ఆవేశం మరో ఆవేశాన్ని జయించి వుండవచ్చు" అన్నాడతను.

నాకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అతడు నన్ను తిరుగుబోతుగా అభివర్ణిస్తున్నాడు. నా పవిత్రత గురించి అతడికి తెలియజెప్పాలని, "ఒక్కసారి నేనెలాంటి దాన్నో నా బాయ్ ఫ్రెండ్స్ నడిగి తెలుసుకో. వాళ్ళంతా నాకు నాలుగడుగుల దూరంలో నిలబడి చేతులు జోడించి నమస్కరిస్తారు తప్ప షేక్ హ్యాండ్‌కూడా ఇవ్వరు" అన్నాను.

నన్ను వదుల్చుకోవాలన్నట్లుగా అతడు, "అయితే నాకబుచేశాకే మళ్ళీ నిన్ను కలుసు కుంటాను" అని వెంటనే వెళ్ళిపోయాడు. ఆ తర్వాత అయిదు వారాల తర్వాత అతడు మా ఇంటికి వచ్చాడు.

అప్పుడు అమ్మ, నాన్నగారు, తమ్ముడు ఊరికి బాగా దూరంగా వున్న బుద్ధుడి గుడికి వెళ్ళారు. నాకు తలనొప్పిగా వుంటే ఇంట్లో వుండిపోయాను.

విషయం తెలిసి చందన్ వెళ్ళిపోతానంటే, "నిన్ను చూడగానే నా తలనొప్పి పోయింది. బహుశా నా ప్రేమ [illegible]మైనదేమో!" అన్నాను.

చందన్ అదోలా నవ్వి, "నన్ను మన్నించు, నీ స్నేహితులు నీ గురించి చాలా గొప్పగా చెప్పారు. అందరికీ నీమీద ఆశ వుంది. అందని పండువని బాధ పడుతున్నారు" అన్నాడు.

"ఆ అందని పండు నిన్నే ప్రేమించింది."

"ప్రేమ అంటే చాలదు. నమ్మకం వుండాలి" అన్నాడతడు చటుక్కున.

"లేదని ఎవరన్నారు?"

"అయితే పెళ్ళికి ముందే నిన్ను నాకు సమర్పించుకోగలవా?"

తెల్లబోయాను, అయితే నా బుర్ర చురుగ్గా పని చేసింది. నా ప్రేమ ఈ నాటిది కాదు. అది నిరూపించుకునేందుకు చందన్ ఓ అవకాశ మిస్తున్నాడు. మళ్ళీ ఇలాంటి అవకాశ మొస్తుందో రాదో!

"చందన్! ఈ క్షణం నుంచీ నేను నీ దాన్ని!" అన్నాను చటుక్కున.

ఒక ఆడ పిల్లనుంచి ఇలాంటి ఆహ్వానం మగాడికి అరుదు. కానీ, చందన్ సంస్కారం అదృష్టానికొంగదు.

అతడు నిట్టూర్చి, "సారీ పశ్మిమా! నువు నిజంగా అమాయకురాలివి. నిన్ను నేను మోసగించలేను" అన్నాడు.

"పదేళ్ళ వయసులో నాకు నువ్వంటే ప్రేమ పుట్టింది. నువ్విక్కడకు రావడంతో ఆ ప్రేమ బలాన్ని పుంజుకుంది. నేనమాయకురాలినే కావచ్చు. అంతమాత్రాన నా ప్రేమకు విలువనివ్వవా?" అన్నాను బాధగా.

"నీతి ఆడదానికే కాదు. మగాడికీ వుండాలి. పాశ్చాత్య దేశాలు వెళ్ళినా నా పవిత్రతను నిలుపుకుంటానని అమ్మా నాన్నలకు మాటిచ్చాను. ఇక్కడింకా రెండు సంవత్సరాలుండాలి. అంతకాలం నా పవిత్రతను నిలబెట్టుకుని మన దేశానికి తిరిగి వెళ్ళేక మా కులం అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాను. నీ ప్రేమతో నన్ను గౌరవించావు. నీకు దూరంగా వుండి ఆ గౌరవాన్ని నిలబెట్టుకుంటాను" అన్నాడతడు.

ఆ తర్వాత నేను క్రమంగా అతణ్ణి ఆలోచనల్లోంచి తప్పించాను.

ఇండియా వచ్చాక ఇరవై నిండకుండానే నా పెళ్ళి జరిగింది. శ్రీవారిది విజయవాడ. ఎమ్మెస్సీ ఎలెక్ట్రానిక్స్ ఫస్టుక్లాసులో పాసై విజయవాడలోనే ఎలెక్ట్రానిక్ వస్తువులమ్మే దుకాణం పెట్టారాయన. చదువును, వ్యాపారాన్ని ముడిపెట్టిన అతికొద్ది మంది ఆధునికుల్లో అతనొకరు!

ఆయనకు నా ఫారిన్ అనుభవాలన్నీ తెలుసు. నేను చెప్పినవన్నీ నమ్మారాయన. ఆయనకు నేనంటే చాలా ఇష్టం.

మా పెళ్ళి జరిగిన ఏణ్ణర్థానిక్కాబోలు ఓ రోజు ఉదయం మా ఇంటికొచ్చాడు చందన్. అతణ్ణి చూసి నేనాశ్చర్యపోయాను.

"ఇండియా ఎప్పుడొచ్చావ్?" అన్నాడు.

"అనుకున్న కంటే ఆలస్యంగా వచ్చినా సమయానికే వచ్చాను" అన్నాడతడదోలా.

"ఉండు. మావారికి ఫోన్ చేస్తాను. ఆయనిప్పుడు షాపులో వుంటారు."

"అవసరం లేదు. మా మనుషులాయన్ని తీసుకు వస్తాంటారు."

"నీ మనుషులేమిటి? ఆయన్ని తీసుకురావడమేమిటి?"

"బజార్లో మీ షాపు నేలమట్టమయింది. మీవారికీ చావుదెబ్బలు తగలాల్సిందే — నేనే ఆపాను" అన్నాడు చందన్.

"ఏమయింది?" అన్నాను కంగారుగా.

"అయితే నీకింకా తెలియదన్నమాట. మీ కులం వాళ్ళు మా కులం ఎమ్మెల్యేని నడిరోడ్డు మీద దారుణంగా హత్య చేశారు. అందుకని మా కులం వాళ్ళందరూ..."

అతడింకా ఏదో చెప్పబోతూండగానే, "పాత స్నేహాన్ని గుర్తుంచుకుని మావారిని రక్షించినందుకు చాలా థాంక్స్ చందన్! వారింటికి క్షేమంగా చేరుతారంటావా?" అన్నాను కంగారుగా.

అతడదోలా నవ్వి, "ఎందుకు చేరడు? ఇక్కడ భార్యకు జరగబోయే మానభంగాన్నాయన కళ్ళారా చూడ్డానికి ఆరోగ్యంగా వుండాలి కదా!" అన్నాడు.

అసలు విషయం అర్థంకావడానికి కాసేపట్టింది.

ఇప్పుడు చందన్ నాకు మానభంగం చేయాలని వచ్చాడు.

కన్నెపిల్లగా నేనే కోరితే కాదని తన సంస్కారం ఋజువు చేసుకున్న చందన్ ఇప్పుడు కులద్వేషంతో నన్ను చెరచాలని వచ్చాడు.

నా ప్రేమ అతడినింకా కోరుతూంటే అదిప్పుడు తీరుతోంది. కానీ, నాకు దగ్గర కావాలన్న అతడి కోరిక ద్వేషంలోంచి పుట్టింది. అంటే ప్రేమకూ, ద్వేషానికీ పరాకాష్ఠ ఒక్కటే! ప్రేమనూ, ద్వేషాన్నీ ఒకటి చేయగల ఆ గొప్పతనం కులసంస్కారానిదని నాకు తెలుసు. కానీ దాన్ని నేను కుసంస్కారమని మాత్రమే అనగలను.

ఆ తర్వాత మా యింట్లో ఏం జరిగిందో అప్రస్తుతం. నేను బతికానో, చచ్చానో, ఉరిపోసుకున్నానో అనవసరం.

ఏ కు(ల)సంస్కారం పరిస్థితులనింతవరకూ తీసుకొచ్చిందో అర్థం చేసుకుని, దాన్ని సమూలంగా నాశనం చేయడానికి నడుం కట్టడం బాధ్యతగా భావించనంత వరకూ నా సాటి పౌరులెవ్వరికీ ఈ కథ చదివేక కూడా నా గురించి ఒక్క కన్నీటి బొట్టు కానీ, వేడి నిట్టూర్పు కానీ విడిచే అర్హత మాత్రం లేదని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

# ప్రమోద వసంతం


వచ్చింది వచ్చింది నవ ఉగాది వసంతం
తెచ్చింది తెచ్చింది నూతన ప్రమోద వసంతం
॥వచ్చింది॥
అరువది వత్సరాల ఘటికా చక్రభ్రమణంలో
మళ్ళీ ద్వాదశ మాస ఆయుష్షులో వచ్చింది
ప్రమోద వసంతం ॥వచ్చింది॥
భారతావని నందనోద్యాన వనంలో నవ
వసంత కోకిల
ఆనంద భైరవిని ఆలపించింది!

భరత భూమి పులకించి షడ్రుచుల ఉగాదికి
స్వాగతం పలికింది.
ఈ భువి నుదయించిన మనిషికి షడ్రుచులను
కాదు అందులో లేని
మానవత్వ రుచిని చూపించమని పలికింది
భారతావని ॥వచ్చింది॥
యువ వసంతుడు సుమ వనంలో చంచ
రీకము వోలె
కుసుమాలపై వ్రాలి మధుర రసాన్ని గ్రోలుచున్నాడు
తన వసంత ఋతు ఛాయలలో విశ్రమించిన
ప్రతి హృదయానికి
సుధా మధురస కలశాన్ని అందించుచున్నాడు
॥వచ్చింది॥
చైత్ర వసంతుడి ప్రవేశంతో కోయిలలు
తమ వత్సర
విరహ వేదనను నివేదించుచున్నాయి.
ఓ వసంత ప్రియా! నీవు లేని కాలం మా "గళం"
మూగ బోయింది.
నీవు మరల రాగానే "అనర్గళం"గా మారిపోయింది.
॥వచ్చింది॥
ఓ వసంత ప్రియా! నీవు శాశ్వతకాలం ఉండాలి
మా శాశ్వత విరహాగ్నిని చల్లార్చి మా హృదయ
మంతా నిండాలి ॥వచ్చింది॥

— కలువకుంట వేదాంతాచార్య
కరీంనగర్

ఓ ఆసుపత్రిలో బోర్డుమీద ఇలా వుంది–
"మీరు తాగే సిగరెట్ల మూలంగా మీ గుండెకు పడుతున్న చిల్లుల గురించి మీకు కంగారు లేకపోయినా మా ఆస్పత్రి కార్పెట్‌కు పడే చిల్లుల గురించి మాకు చాలా బెంగగా వుంది. కనుక దయచేసి సిగరెట్లు కాల్చకండి."

—పద్మశ్రీ, మాణిక్యారం



## కాలం రెక్కలు తెగిన వేళ

ఉషప్రియ,

మొన్ననే కొత్త సంవత్సరం వచ్చింది.

సంవత్సరం మారటం వింతేమీ కాదు. పంతొమ్మిది వందల ఎనభయి ఎనిమిది తరువాత ఎనభయి తొమ్మిది రావటమే వింత.

ఫస్ట్ జనవరినాడు నిద్ర లేచేసరికి నా వీపు మీద ఏదో బరువుగా వున్నట్లు అనిపించింది. మొదట, మా పిల్లాడేమో అనుకున్నాము. వాడు, బరువుగా వున్నట్లు నాకెప్పుడూ తోచలేదు. పైగా వాడైతే నా గుండెల మీద పడుకుంటాడు. అంచేత, మా పిల్లాడు కాడని తేల్చుకున్నాము.

ఇదేదో కొత్త వస్తువు. బండరాయిలా వుంది. బహుశా గుదిబండేమో!

నెమ్మదిగా కళ్ళు తెరిచి బండ కిందుగా పాక్కుంటూ బయటికి రావాలని ప్రయత్నించాము. అలవాటు తప్పిపోయి పాకలేక పోయాము. నేను మరచిపోయాను కానీ, మనందరం ఒకప్పుడు పాకే జంతువులమే కదూ! కొందరికి గతం క్షుణ్ణంగా జ్ఞాపకం వుండడం వల్ల వాళ్ళు వడివడిగా పరుగెత్తి అప్పుడే ఏకకణ జీవులైపోయారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనములు.

గూండాలు సర్కారీ కావచ్చు, స్వంతం కావచ్చు. ఎవరైతేనేం గూండాలు గూండాలే. వాళ్ళంతా నా పక్కనే పడున్న సఫ్దర్ హాష్మీ దేహం మీద పడి తుది శ్వాసల్ని పీల్చేస్తున్నారు. "మనబోటి కళాకారులకు కాలం చెల్లిపోయింది" మూల్గుతున్నాడు హాష్మీ.

పాకటం ఎట్లాగూ కుదరలేదు. నోరు పెగిల్చి నూతన సంవత్సర ప్రగాఢ విచారాన్ని వ్యక్తం చేయాలనుకున్నాము. ఇప్పుడది ఆచారం కూడాను. నోటెమ్మట మాట పెగల్లేదు. గుదిబండ అన్నాను కదూ, అది గూండాగా మారి ఉరితాడులా గొంతుకు బిగుసుకుపోయింది. అప్పుడు గుర్తుకువచ్చింది మేము కర్ఫ్యూ నీడన బతుకుతున్నామని.

ఆర్మీనియా భూకంప శిథిలాల మధ్య నేలమాళిగలో ఎవరో రెండు నాళాలు వున్నాట్ట. అదో విశేషంగా దూరదర్శింపచేసారు. అందులోవున్న ఘనకార్యం ఏమిటో మాకయితే బోధపడ్లేదు. ఇక్కడ శిథిలాల మధ్య నేలమాళిగల్లో బతకటమే మా జీవన విధానం మరి!

మొన్ననే ఘోరీ మహమ్మద్ వచ్చి వెళ్ళాడు. ఇది అతనికి ఆరవ దండయాత్ర అనుకుంటాను. గత నెలలో ప్లాసీ యుద్ధం జరిగింది. రాబర్ట్ క్లయివ్ సిరాజ్ ఉద్దౌలానట, మేం వాళ్ళను పట్టించుకోలేదు. నిష్పక్షపాతంగా వుండాలని మేం శాంతి శిబిరం లోనూ దూరలేదు!

చెట్లెక్కి జరుగుతున్న వింతను కళ్ళారా చూసి ఆనందించటమే మా పని. ప్రేక్షకులు అంతకన్నా మరేం చెయ్యగలరని! కొమ్మల మధ్య గెంతుతూ, పొట్ట గోక్కుంటూ, తోక ఆడించుకుంటూ మధ్య మధ్య కేరింతలు పెడుతుంటే ఎంత ముచ్చటగా వుండిం దని!

ఇక్కడ చరిత్ర బట్ కొట్టి, నూట ఎనభయి డిగ్రీలు మలుపు తిరిగింది. మా చైత్రయాత్ర సఫలమైతే త్వరలో ఆడమ్ ఈవుల్లోనో, నరవానరాన్నో కలుసుకుంటాం.

మన ప్రభువులు బొత్తిగా అమాయకుల్లా వున్నారు. మేమంతా శవాల గదిలో బతికేస్తున్నట్లు వాళ్ళకు తెలిసినట్టు లేదు. డబ్బు దండుగ కాకపోతే శవాల మీద కర్ఫ్యూ ఏమిటి?

ఇటీవల పెంగ్విన్ పక్షులు వచ్చేయి. ఇక్కడ చలికి తట్టుకోలేక, భయపడి పారిపోయాయి. ధృవ ప్రాంతాలకన్నా భూమధ్య రేఖా ప్రాంతాలే మరింతగా గడ్డ కట్టుకుపోయాయట మరి!

అంతమందునూ వాక్యముండెను. ప్రభువులు ఈ లోకం గడ్డకట్టుగాక అనిరి. అట్లనే ఆయెను.

జాబు రాసేటప్పుడు జాగ్రత్త. ఉత్తరాల చివర్న 'పి' అక్షరాన్ని నిషేధిస్తూ ఇక్కడ ఉత్తర్వులు వున్నాయి. ఇక్కడ 'నా' అనుకోవడం తప్ప 'పి' అనుకుంటే అక్రమ సంబంధమే!

రెండు అంచుల్లో 'పి' వుండిపోయింది కాపీ లేకుండా 'పి డాపి' అని రాయాలనే వుంది. ఆదర్శం కాకపోయినా చట్టబద్ధ జీవితం తప్పటం లేదు కనుక, రెక్కలు రెంటినీ కత్తిరించుకుని ముగిస్తాను.

# TELUGU FOUNDATION OF TANA

6 Partridge Hill Road • Dover, MA 02030

ANNOUNCEMENT OF TWO SCHOLARSHIPS BY TANA FOUNDATION

Deadline: May 15th, 1990.

The Board of Trustees of Telugu Foundation of TANA are pleased to announce the establishment of two annual merit scholarship awards of $1,000.00 each to eligible high school seniors. The 1990 scholarships shall be awarded at the TANA Youth Conference to be held at St.Louis, MO during the first week of July, 1990.

Eligibility criteria and guidelines to be followed are similar to those used for the National Merit Scholarship Awards.


Additional criteria of demonstrated service to the Telugu ethnic community or propagation of cultural heritage and financial need may also be considered if and when necessary.

Interested students or others may send nominations by contacting your local Telugu Organization's President or one of the following persons: Dr. Ram Nunna, (508) 785-2164 for those living east of Missisippi; Dr. Ramarao Kaza, (314) 822-4417 for those living west of Missisippi; Dr. Jagan Lingamaneni, (708) 747-3342, Chairperson of Scholarship Committee; Dr. K.V. Rao, (718) 886-4647.

TELUGU FOUNDATION OF TANA
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

Sd/- K.V.Rao
Secretary, TANA Foundation.

**When you need to make the right move.**




Triveni Gurikar
Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



DEGNAN BOYLE
REALTORS
THE SIGN OF EXPERIENCE

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

K.V.Rao

1. Of course, they outnumber the humans by all means. Apart from fishes, bacteria, viruses, 8-legged insects all outnumber humans in numbers.
2. Per se, neither sharks nor whales are known to be maneaters; they rarely attack humans, although the sharks, especially the white shark, tiger shark, blue shark, mako, hammerhead sharks are known to attack or bite humans. Most avoid human contact ! Except in fiction, whales never attack.
3. In tropical America, there are some fishes which swim on surface looking for insect food. They have a "2 in 1" eye on either side of head. In this "2 in 1" eye, the upper half adopted for vision in air, while the lower half for vision in water. The lens of the eye is shaped so that it can focus in both air and water simultaneously on 2 distinct retinal areas.
4. The largest fresh water fish is the European catfish, or wels, growing upto 11 feet long and 500 plus lbs. Russians reported bigger ones even.
5. The largest salt water fish is the rare plankton-eating whale shark, seen in warmer climates of the big oceans, growing upto 60 feet long and weighing upto 60,000 lbs. They lay the largest eggs of any living creature. Amongst carnivorous fishes, the white shark grows as much as 37 feet long and weighs about 7000 lbs.
6. Goby fishes of the Marshall Is, measuring about 0.5 in . Some species of Schindleria of Samoa measuring about same size, weigh 2 mg !
7. Dwarf pygmy goby of Phillipines, (Pandaka sp) a colorless and nearly transparent fish, measure about 0.3" and weigh 4-5 mg.
8. The long-faced dwarf shark (Squaliolus sp) of Western Pacific : 4.33"!!
9. The so called flying fish of Barbados, do not really fly, but glide. Propelled by their tails, they leap into the air at speeds of upto 20 mph and use their wide pectoral fins as wings. They can jump as high as 20 feet up in the air and can glide upto 1300 feet !
10. This is a tricky question. There are many fishes which are really beautiful; almost all varieties of goldfishes, almost all varieties of multi-colored fishes of the coral reefs; but lionfishes found amongst the coral reefs are considered by beauty lovers as the most beautiful!
11. Members of the labrynth fish family build nests from air filled mucus coated bubbles. The bubbles are blown by the males and used to form a raft. The eggs are laid in water, then caught by the adults in their mouths and spit into the underside of the raft. After the eggs hatch, the young stay on the raft under the protective eyes of the father.
12. Yes ! Many species of catfish survive long periods out of water; and in fact live mostly on land. The mudskipper, a small fish that inhibits swamps in Africa spends much of its time out of water.
13. Fishes can have parasites like any other living beings. The bitterling a member of European carp family uses a mussel both as a nursery as well as host, sucking out the nutrients from the host ! Some pearlfish live inside sea cucumbers (anemones) and eat the internal organs of the host, which incidentally have remarkable powers of regrowth !
14. As above mentioned, some species of carp use shellfish as nursery; while the Mozambique mouth breeder uses its mouth as nursery.
15. The Alaskan blackfish lives in frigid waters and it can survive being immobilised in a block of ice. The pupfish lives in waters of 120 F !
16. The answer to this question varies from place to place. But, by and large, the most common variety is that of carp.
17. The least common ones are the pre-historic ones : A primitive fish, the coelacanth, was fished out from South African coast in 1938. Since then only about 100 have been caught so far !
18. Sailfishes (Istiophorus sp) go upto 68 mph, while more common swordfish have often been timed at 60 mph.
19. Fishes that inhabitate the deepest seas, like stone fishes are the slowest mobile fishes. They hardly move, they wait for the prey to come
20. Of course, fishes help in 'environmental cleaning'. Most fi shes eat dead and dying material and thus help in the food chain also. Our toxic wastage dumped into seas, of course kill these environmental cleaners.

**MATRIMONIALS**

**M9003053:** For a 32 yrs. Telugu Brahmin Gentlemen , 5'8" tall, well employed in US and US Citizen. Pl.Wt.to Fwg. Adr.

**M9004062:** Friend invites correspondence for Andhra Vysya Computer Professional, MS, 27 yrs. 5'6" from well educated, beautiful Vysya girls. Pl. Call (201) 321-8637.

**M9004072:** For a Brahmin gentleman, 31 yrs. 5'8", Employed in US, PR, from Tall, Fair, CPA or CA. Pl.call (508) 624-=4516.

**F9003043:** Physician father invites alliance from Telugu Brahmin doctors, 24-27 yrs. for his fair and pretty daughter doing master's program. Pl. Call: (606) 886-9216 .

**M9005081:** For a Telugu Brahmin, M.Sc.,worked as a software developer in Qatar, Had courses in England, 35 yrs. 5'10" working in India from fair and beautiful citizen US/Canada girls of 30 years. Caste/Language no bar. w.r.t. K.B. Rao, 1-4-886/1-13, New Bakaram, Hyderabad - 500 380.

**F9003053:** For a Telugu Brahmin Girl, Ph.D., 34 yrs. 5'4" doing post doctoral fellowship in US from Brahmin professionals. Pl. Call Ms. Shanta Bai, (718) 948-2301.

**F9004062:** For a Vydiki Telugu Brahmin girl, 30 yrs. Comp.Scientist, well settled in US from Non-Sandilyasa Telugu Brahmins settled in US. Pl. Call (201) 625-0741.

**F9004073:** For a divorced in 10 days, employed girl, 38 yrs. 5'2", well educated, musician, and painter from settled gentlemen. Caste or region no bar. Pl. w.r.t. following address .

**F9004082 & F9004092:** For Kausika Vaidiki Brahmin girls: 1. Ph.D. (Quantum Optics), 30 yrs, 5'3" & 2. M.Phil (Life Sciences), 25 yrs. 5'4", from well qualified/settled Telugu Brahmin Gentlemen in US below 35 & 30 yrs. respectively. Pl.w.t. Mr. Suryakanth Rao, "Meduri", Avanti Nagar, Basheer Bagh, Hyderabad - 500 029, India.

**F9005101:** For a Kamma girl completing research in microbiology, 27 yrs from Kamma Fair Tee-totaller, Healthy groom,Ph.D/Engr/MS, India/Abroad, over 5'4", below 32 yrs. Pl. Call (201) 422-7320.

**F9005111:** For a 37 yr. old widow with 10 year old son visiting U.S.A. from Telugu Brahmin divorced/widowed men. Pl.Call (609) 799-2175.

**F9005121:** For a Telugu Kamma girl, 28 yrs. 5'4", tall, doing MS in US from qualified individuals. Pl. Call (201) 249-9047.

F9005131: Parents invite alliance for their son, MD 27 years, 5'.6", PR/US. Please write to: Mrs.S.Duvvuri,#102,Greenbelt Rd,Greenbelt,Md 20770.

--------------------------------------------

**************************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

**************************************

PR=Permanent Resident
CT=Citizen of US

--------------------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

**************************************

## పిచ్చిదొంగ

అర్థరాత్రి పన్నెండు గంటలు దాటుతోంది. లంకంత ఇంట్లో ఒక్కతే పడుకున్న ఉషకు భయంగా వుంది. ఉదయమే బంధువుల పెళ్ళికి తల్లీ తండ్రీ హైదరాబాద్ వెళ్ళారు.

కొత్త సినిమా రిలీజయ్యిందని ఫస్ట్ షో కెళ్ళిన అన్నగారు టిక్కెట్లు దొరకక తిరిగి వచ్చి భోజనం చేసి కొంపమునిగినట్టు మళ్ళీ సెకండ్ షోకి వెళ్ళాడు. ఉషకు తెల్లవారితే ఇంగ్లీషు పరీక్ష. చదువుదామంటే నిద్ర వస్తోంది. అదేం కర్మో ఆ నిద్ర కూడా క్లాస్ పుస్తకాలు చదువుతుంటేనే వస్తుంది. అదే ఏ నవలన్నా అయితే వచ్చే నిద్ర కూడా ఎంచక్కా వెనక్కి పోతుంది. ఆలోచిస్తూ పడుకుంది తెల్లవారుజామున లేచి చదవచ్చులే అనుకుని కళ్ళు మూసుకుంది.

వెంటనే పౌరాణిక కథల్లో రాక్షసులు, జానపద కథల్లో దెయ్యాలు, డిటెక్టివ్ కథల్లో దొంగలు ఉష కళ్ళముందు నిలిచి భయకంపితురాల్ని చేశాయామెను.

గుర్తున్న దేముళ్ళనందరినీ తలచుకుంది. వచ్చినంతవరకు ఆంజనేయ దండకం వల్లించింది. అయినా భయం మాత్రం వదల్లేదు.

ఏ చిన్న చప్పుడైనా సరే దొంగలెవరైనా వచ్చారేమోనని భయంగా వుంది. అన్నగారి మీద చెప్పలేనంత కోపం వచ్చింది. ఈవేళ సినిమాకి పోకపోతే ఏం పోయింది? ఆ పోయేవాడు తనని కూడా తీసుకుపోయి వుంటే ఈ భయం వుండేది కాదు. ఇక్కడ నేను ఒక్కదాన్నే భయంతో ఛస్తుంటే అక్కడ వాడు ఎంచక్కా సంతోషంగా సినిమా చూస్తున్నాడు. నాన్నగారు వచ్చిన తర్వాత వాడి తిక్క వదిలించాలి.

ఉష అలా అనుకుంటుండగానే పెరట్లో ఏదో దబ్బున పడిన చప్పుడైంది! దొంగేమో గోడ దూకి వుండవచ్చు! దొంగ ఊహ రాగానే ఉష వళ్ళంతా భయంతో బిగుసుకుపోయింది. తమ వంటింటి తలుపు గడియ కూడా లూజుగా వుంటుంది. బయటినుంచి కాస్త ప్రయత్నించి తీసేయవచ్చు.

సెకండ్ షోకి వెళ్ళి వచ్చే అన్నగారు తలుపు తీయమంటే ఎక్కడ నాన్నగారు తిడతారోనని ఎన్నిసార్లో అలా బయటినుంచి తీసేసి ఇంట్లోకి వచ్చి తలుపు వేసేవాడు. ఈ దొంగ వెధవ కూడా అలాంటి పనిచేస్తే 'అమ్మో' కళ్ళు గట్టిగా మూసుకుని దుప్పటి నిండుగా కప్పుకుంది. వంట గదిలో ఏదో నల్లటి ఆకారం కదులుతోంది. భయంతో శరీరం బిగుసుకుపోయింది ఉషకు. కళ్ళు మూసుకున్నదే కాని ఆ నల్లటి ఆకారం గదిలోకి వచ్చి దుప్పటి లాగి కత్తి చూపించి బెదిరిస్తుందని మనస్సు పదేపదే చెబుతున్నది.

ఆ నల్లటి ఆకారం ఆమెకు దగ్గరగా వచ్చి దుప్పటి లాగేసింది. కళ్ళు తెరచిన ఉష ఆ బెడ్ లైట్ కాంతిలో ఆ నల్లటి ఆకారాన్ని చూసి కెవ్వున అరవబోయింది.

"ఉష్, అరిచావంటే పీక పిసికేస్తాను జాగ్రత్త! ఆ చెవుల రింగులు, మెడలో గొలుసు ఇచ్చెయ్యి. నిన్నేం చెయ్యను" అన్నదా ఆకారం.

ఉష మెదడులో వెంటనే ఓ ఆలోచన మెరిసింది. రెండు చెవులకు చేతులు అడ్డంగా పెట్టుకుని గట్టిగా ఏడుపు మొదలుపెట్టింది. ఆ ఆకారం చెవుల రింగులు లాక్కోబోయింది.


"గొలుసు తీసుకో కాని రింగులు తీసుకోవద్దు, మొన్న పండక్కి మా నాన్నగారు బంగారు రింగులు చేయించారు. అవి పోతే మళ్ళీ కొనరు, పైగా కొడతారు" ఏడుపు మరింత పెంచింది ఉష.

"ఆ ఇత్తడి గొలుసు నాకెందుకు? బంగారు రింగులు ఇటివ్వు" అంటూ ఉష చెవుల రింగులు గట్టిగా లాగింది ఆ ఆకారం.

సినిమా కెళ్ళిన అన్నగారు వచ్చాడులా వుంది. తలుపు చప్పుడైంది. వెంటనే ఆ నల్లటి ఆకారం చీకట్లో కలిసిపోయింది.

పిచ్చిమాలోకం! రింగులు బంగారువి అనగానే నమ్మేశాడు. దొంగల్లో కూడా ఇలాంటి దద్దమ్మలుంటారు కాబోలు. బంగారం గొలుసు పోకుండా కాపాడుకున్నందుకు తన ఆలోచనకు తనే మురిసిపోతూ వచ్చి తలుపుతీసి అన్నగార్ని చెడామడా చివాట్లు పెట్టింది.

—సుహాసిని




అస్థిపంజరాలకు పలుచటి తోలు కప్పినట్టున్నారు రావులమ్మ, ఆమె పిల్లలూను.

బుడతలకు తొమ్మిదేళ్ళు, ఏడేళ్ళూను. అనామకులకు పేర్లు అనవసరం అని కాబోలు, వారిని పెద్దోడు, చిన్నోడు అనే పిలుస్తుంది రావులమ్మ.

పెద్దోడు చిరిగిపోయిన, వదులైన ఖాకీ నిక్కరులో... బయటపడిన నల్లటి, నగ్నమైన దేహంతోటే... పనిలోకి వెళుతూంటాడు తల్లితో పాటు.

వాళ్ళ పని అగ్గిపెట్టెలు తయారుచేసే కంపెనీలో. అగ్గిపెట్టెల మీద లేబెల్స్ అంటించడం పెద్దోడి పని.

ఇక చిన్నోడయితే బిగుతుగా, మొలకు నాసుకుపోయిన ఎర్రటి చెడ్డీతో తిరుగుతూంటాడు. మిగతా బాడీలోంచి ఎముకలన్నీ ఎక్స్-రే ఫోటోలోలా కనిపిస్తూంటాయి.

రావులమ్మకు భర్త లేడు. ఆ బుడతలకు తండ్రి లేడు. ఆ తల్లే రెక్కలు ముక్కలు చేసుకుని వాళ్ళను సాకవలసి వుంది.

తొమ్మిదేళ్ళ పెద్దాడు కూడా పనిలోకి వెళుతున్నా-పొట్టలూ, బట్టలూ రెండూ కరువే వాళ్ళకు.

నగ్న దేహాలతో, వెన్నుకు అంటుకుపోయిన కడుపులతో, లోతుకు పోయిన కన్నులతో, ఆకలి చూపులతో- లేచొచ్చిన అస్థిపంజరాలలా, ఎక్స్-రే ఫోటోలలా కదలాడే ఆ బుడతల్ని చూస్తూంటే కన్న కడుపు తరుక్కుపోతూంటుంది ఆ తల్లికి.

ఎప్పుడైనా, ఎవరైనా పెట్టిన అన్నం తెచ్చి ముందు పెట్టగానే- హోటల్ బయట చెత్తకుండీ వద్ద ఎంగిలి ఆకు కోసం కలబడే కుక్కల్లా- ఆబగా ఆకు మీదకు దండెత్తే బుడతల్ని చూస్తూంటే కడుపు చెరువవుతుంది ఆమెకు... ఆ పసివాళ్ళకు పూటకో ముద్దయినా పెట్టలేకపోతున్నానే అన్న ఆవేదన ఆ కన్న ప్రాణాన్ని కలచివేస్తూంటుంది.

ఒక రోజున ఎవరో ధర్మాత్ములు ఇచ్చిన పాత చొక్కా ఒకటి ఇంటికి పట్టుకొచ్చింది రావులమ్మ.

దానిని చూడగానే 'నా కంటే- నా కంటూ' బుడతలిద్దరూ కీచులాడుకున్నారు.

"నీ కది పెద్దదయిపోతుందిరా, చిన్నోడా! పైగా, అన్న పన్లోకి ఎల్తన్నాడు గదరా, ఆ డొంటిమీదకో చొక్కా అయినా లేకపోతే ఎలాగని ఓ అమ్మనడిగి తెచ్చానిది" అంది రావులమ్మ.

పెద్దోడు సంబరంగా ఆ చొక్కా తొడుక్కుంటూంటే- చిన్నోడు ముఖం దించేశాడు.

"మరి నాకు మాత్రం చొక్కా వొద్దా? నాకు మాత్రం వొంటికి చలేయడం లేదా? నేను మాత్రం మీతోటి కంపెనీకి రావడం లేదా?" అన్నాడు వాడు అలుగుతూ.

"లేదు, నాన్నా! ఇది అన్నకు కురచయిపోగానే నీకే ఇచ్చేస్తాడుగా?" అందామె వాణ్ణి వొళ్ళోకి తీసుకుని అనునయిస్తూ.

హఠాత్తుగా పెద్దోడికి జబ్బుచేసింది.

అసలే ఆకలి జబ్బు. దానికి తోడు ఏదో జబ్బు.

ఆ రెండు జబ్బులతోనూ పోరాడే వోపిక లేక కాబోలు చెప్పా చేయకుండా ఈ లోకం నుంచి నిష్క్రమించాడు పెద్దోడు.

కడుపులో చిచ్చుపెట్టిన పిల్లోడి శవం మీదపడి లేని వోపిక తెచ్చుకొని మరీ ఏడుస్తోంది ఆ తల్లి.

బిక్కు బిక్కు మంటూ బిక్క మొకంతో అన్న శవం దగ్గరకు చేరాడు చిన్నోడు.

పరిస్థితి అర్థమయ్యీ, అవకుండా వుంది వాడికి.

"అమ్మా! అన్నకు ఏమయిందే?" అనడిగాడు తల్లిని.

ముక్కు చీది, "నీ అన్న చచ్చిపోయాడురా, చిన్నోడా!" అంటూ వాణ్ణి కావలించుకుని ఏడ్చింది రావులమ్మ.

"అయితే అన్న ఇక రాడా?"- చిన్నోడి సందేహం.

"రాడు రా. మనకిక కనిపించడు."

హఠాత్తుగా చప్పట్లు చరిచాడు చిన్నోడు, "భలే, భలే!" అంటూ సంతోషంగా.

"అయితే ఆ చొక్కా ఇక నాకే!... కదే. అమ్మా?" అన్నాడు సంబరంగా.

చిన్నోడి పలుకులకు వులిక్కిపడింది రావులమ్మ.

అక్కడున్న వారంతా కొయ్యబారిపోయారు.


ఎన్నో సంవత్సరాల అనుభవంతో

I A T A

With Best Compliments From

" For a fare deal ........ " dial

" మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం" ..................

SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

All domestic and International Travel.
Prompt and Excellent Service.
Competative Air Travel Fares.

For more information please call:-
Mr. VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*

**Sari Emporium**

**A UNIQUE SARI AND FABRIC STORE**
Serving Central New Jersey
WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

Telugu Fine Arts Society

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

CHILDREN/: DATE OF BIRTH ______________ ______________
______________ ______________
______________ ______________

ADDRESS: ______________ No. Street
______________ City State/Zip Code

PHONE: ______________ Home ______________ Office

OCCUPATION: ______________ Member's ______________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chirldren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________ DATE:__________

===========================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

===========================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

-------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:______________
Address:______________

City/State/Zip Code______________

# WHY ? by Krishna Vemuri

I have been mystified (Why?) when the answer to a question or problem leads to a stone wall or philosophy without ever getting a clear cut answer. Some WHY questions may have answers but why these WHY's in the first place? Here are some WHY's listed in order of serious, inquisitive and light categories.

1. WHY does mankind struggle so hard to achieve fame and money? It may be argued that ones deeds will be etched into history. But what when the world ends and the civilization simply perishes? "Ozymandis" was a great ruler of Egypt, so says an inscription on his beheaded statue in the middle of a desert. Whatever happened to his glory? WHY is there no logical connection from one life to the other?

2. WHY is that Indians tend to conduct festivals and religious functions based on the time and day in India and not the local time? We are operating according to "Heliocentric" time, as such it is not correct and ominous to use the Indian time.

3. WHY is that our Indian folks maintain a different set of standards in their attitude and behaviour at Indian and American functions? They are so disciplined, control their children, stand in line, make reservation and stick to their seats as if stuck by Crazy glue at non-Indian functions but consider the auditorium as an extension of their living room with children screaming and running in and out thus distracting the truly serious audience. WHY is that part of the family always wants to get in prior to registration at functions making the organizers uncomfortable and turn them into "the roving eye" for "sneakers"?

   The typical answer to this set of "WHY's" seems to stem from the deep belief in being a ROMAN in ROME!

4. WHY is that most college going Indian girls have a superiority complex and ignore Indian boys but like to rub shoulders with non-Indian boys?

5. WHY is that Indian parents object their children from dating and socializing?

These are sensitive issues. WHY don't you enter into a dialogue through Telugu Jyothi?

THANKS TO THE VOLUNTEERS WHO HELPED FOR UGADI DINNER

| | |
|---|---|
| NIRMALA | AKKAPEDDI |
| USHA | AMBLE |
| LAKSHMI | BANDARU |
| BHARATI | BHAVARAJU |
| RAJITA | BHAVARAJU |
| VASUDHA | BHAVARAJU |
| IRAVATI | CHALIKONDA |
| VIJAYA | CHALIKONDA |
| KRISHNA | DAMA |
| RAJARAJESWARI | DAMA |
| KUMARI | DODLA |
| SUNANDA | DUGGIRALA |
| SYAMALA | ELESWARAPU |
| VIJAYALAKSHMI | JASTI |
| SAVITRI | JONNADA |
| LAKSHMI | KALLURI |
| ANUP | KAUTHA |
| APARNA | KOLLI |
| BALA | MADDURI |
| ANANTHA LAKSHMI | MEKA |
| RAJANA | MEKA |
| SUJANA | MEKA |
| RAMANI | MUNAGALA |
| MADHAVI | POLEPALLI |
| PRABHA | RAGHUNATH |
| JYOTHI | RAO |
| LAKSHMI | RAO |
| SATYAVENI | RAO |
| SRILATA | RAO |
| ANNAPURNA | RAVINUTHALA |
| VIJAYALAKSHMI | SALADI |
| UMA | SHARMA |
| SYAMALA | SREEPADA |
| SUDHA | TOGA |
| JYOTHI | VEMULA |
| MADHAVI | VEMURI |

(OUR APOLOGIES IF WE MISSED ANY NAMES)





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**
1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**
1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

(*Subject to RBI regulations)

For further details please contact:
**Bank of Baroda**
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# CHAND PALACE

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

~~7.95~~

BRING YOUR OWN WINE

## FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling
To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

**539-7433**

79 Washington Street, Morristown
(Route 24 West)

*WE ARE PLEASED TO ANNOUNCE THAT.....*

# MRS. AMBA RAO

An accomplished Veena Artist started giving Classes in New Jersey on Saturday and Sunday.

*For Information Please Call:*

**718-463-5472 (NY)**

**201-464-4159 (NJ)**



Mrs. Amba Rao has been teaching Veena for the last 10 years in New York City. She has given numerous performances in the tri-state area. She is an active social worker in our community.

---

## *The Fastest Way For Your Savings To Grow...*

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**


Hours


Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam
Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**